నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | అక్టోబర్ 17, 2023 | www.navatelangana.com

అడిషనల్ కమిషనర్‌ను కలిసిన దళిత సంఘాలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో ఇటీవల అంబేద్కర్ విగ్రహానికి ముసుగు వేసిన సానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం దళిత సంఘ నాయకులు గ్రేటర్ వరంగల్ మునిసిపల్ అడిషనల్ కమిషనర్‌ను కలిసి, వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్నికల నియమావళిపై అవగాహన లేని సానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి ముసుగు వేయడమే కాకుండా అడిగిన వారిపై దురుసుగా ప్రవర్తించాడని అన్నారు. శ్రీనివాస్ ను వెంటనే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. చేసిన తప్పుకు శ్రీనివాస్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ధూపాకి సంతోష్, కొమ్ముల సురేష్, వల్లెం సుధాకర్, కొట్టే శ్రావణ్, బొల్లం రామ్ కుమార్, మదన్ మోహన చారి, మోయునుద్దీన్ శ్రీనివాస్ రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా గుర్రపు శ్యామ్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా నగరంలోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన గుర్రపు శ్యామ్ నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం హైదరాబాదులోని కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రమేష్ కుమార్ మీదుగా శ్యామ్ నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ, రాష్ట్ర నాయకులు మోదుగు లాజర్, మోదుగు ఇంద్ర, బొక్కల వెంకటస్వామి, గద్దల కుమార్, తాటికాయల చిరంజీవి, జెరిపోతుల విల్సన్, సంపత్, సారన్న పాల్గొన్నారు.

జనగామకు సీఎం కేసీఆర్ వరాలు







నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జనగామ నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ వరాలు ప్రకటించారు. ఎన్నికల్లో భాగంగా సోమవారం సాయంత్రం జనగామ పట్టణంలో 'ప్రజా ఆశీర్వాద సభ'ను నిర్వహించారు. ఈ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించి తీసుకురాగానే చేర్యాలను నెల రోజుల్లో రెవెన్యూ డివిజన్ చేస్తామని హామీనిచ్చారు. అంతకు ముందు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పలు విన్నపాలను సీఎందృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో జనగామలో మెడికల్ కాలేజీ వున్నందునా దాంతోపాటే నర్సింగ్ కాలేజీ, పారా మెడికల్ కాలేజీలు వస్తాయన్నారు. బచ్చన్నపేట చెరువును పలుమార్లు సీఎం గుర్తు చేసుకున్నారు. జనగామ ఎప్పటికీ కరువుబారిన పడకుండా మల్లన్నసాగర్ నుండి తపాస్‌పల్లికి లింకు కలుపుతామన్నారు.

12నియోజకవర్గాల్లో గెలుస్తాం : మంత్రి ఎర్రబెల్లి

జనగామ జిల్లాలోని 3 నియోజకవర్గాలతోపాటు ఉమ్మడి వరంగల్‌లోని 12 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకే గెలుస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. జనగామపై అందరి కంటే సీఎం కేసీఆర్‌కే అధిక ప్రేమ వుంటదన్నారు. మిమ్మల్ని చూసే మాకు ఓటేస్తరన్నారు.

గెలిపిస్తే పెద్ద పాలేరుగా పనిచేస్తా : పల్లా

జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిస్తే పెద్ద పాలేరుగా పనిచేస్తానని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి హామీనిచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచాక చీటకోడూరు రిజర్వాయర్ ద్వారా జనగామ వాసులకు తాగునీరందిస్తానన్నారు. జనగామలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని సీఎంను కోరారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా చేయాలని, నర్సింగ్ కాలేజీ, పారా మెడికల్ కాలేజీ, వెటర్నరీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయాలన్నారు.

బీఆర్ఎస్‌లో 'పొన్నాల' చేరిక

సీఎం కేసీఆర్ సమక్షంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య బిఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు మాజీ మున్సిపల్ ఛైర్మన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బీజేపీ కౌన్సిలర్ శ్రీనివాస్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు.

బహిరంగసభలో మంత్రి సత్యవతిరాథోడ్, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, జెడ్పీ ఛైర్మన్ పి. సంపత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, నాయకులు బోడకుంటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ జమున, నాగపురి రాజలింగం, మండల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఆలస్యంగా సీఎం పర్యటన

సీఎం కేసీఆర్ బహిరంగసభ మధ్యాహ్నం 2.00 గంటలకు జరగాల్సి వుండగా, సాయంత్రం 4.00 గంటలకు వేదిక వద్దకు సీఎం చేరుకున్నారు. 22 నిమిషాలపాటు సీఎం ప్రసంగించారు. కాంగ్రెస్, బిజెపిలపై ఘాటైన విమర్శలు సైతం ఎక్కుపెట్టకపోవడం గమనార్హం. సాదాసీదాగా మాట్లాడి జనగామ నియోజకవర్గానికి పలు హామీలను ఇచ్చి తిరిగి వెళ్లారు.

విపక్షల నేతల ముందస్తు అరెస్టులు

ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచార సభ నేపథ్యంలో జనగామ పోలీసులు నియోజకవర్గంలోని విపక్ష నేతలను పలువురిని హౌజ్‌అరెస్ట్ చేశారు. పలువురు నేతలను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, బిజెపి అధ్యక్షులు ఆరుట్ల దశమంతరెడ్డి, సిపిఐ నేతలను అదుపులోకి తీసుకున్నారు.

ఆ ఇద్దరివీ పార్టీలు వేరైనా..మనసులు ఒకటే



- ఎన్నికల్లో ఎదుర్కొనలేకే కుట్రలు
- తన పదవీకాలం తెరచిన పుస్తకం
- ఐదేళ్లలో నర్సంపేట ఖ్యాతిపెంచా
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

ఆ ఇద్దరివీ పార్టీలు వేరైనా మనసులు ఒక్కటే.. ఎన్నికల్లో ఎదుర్కోలేక 2014 నాటి కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో బస్టాండ్ సమీపంలోని బీఆర్ఎస్ కార్యాలయాన్ని పెద్ది ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యేగా పదవులు అనుభవించిన రెండు పార్టీలకు చెందిన వారు ఎవరు ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల్లో తనను ఎదుర్కోలేక 2014లో ఓ పెద్ద మనిషి రాత్రికి రాత్రే పోటి నుంచి తప్పుకొని ఓటమికి కుట్రలు చేశాడన్నారు. 2018లో తన ఓటమే లక్ష్యంగా ఇక్కడి నుంచి తప్పుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి పారిపోయాడన్నారు. ఇటీవల ఓ జాతీయ పార్టీలో చేరి పోటీ చేయడానికి సిద్ధపడి ఉన్నఫళంగా పార్టీ మారడానికి ప్రయత్నించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ పెద్ద మనిషి పోటిలో ఉండాలనే తాను కోరుకుంటున్నాని తెలిపారు. నర్సంపేట రాజకీయాలను ఎటువైపు తీసుకెళ్తున్నారో ప్రజలు గుర్తించాలన్నారు. ఐదేండ్ల తన పదవీకాలం తెరిచిన పుస్తకమన్నారు. నీతికి నిజాయితీకి, చిత్తశుద్ధికి పట్టంకట్టాలన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచాననీ, అదే ఇద్దరు సుదీర్ఘ కాలం పాటు పదవీల్లో కొనసాగినా ప్రజలను ఏనాడు దగ్గరకు రానివ్వలేదనీ, ఇకపదవే దక్కక కానరాకుండా పోయారని ఎద్దేవా చేసారు. తాను 2014లో ఓడిపోయిన ప్రజల వెన్నంటే ఉన్నాననీ గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా ఐదేండ్ల పదవీలో ఓ పేదింటి రైతు బిడ్డగా అసెంబ్లీలో రైతు గొంతుగా నిలిచి పరిష్కరించాన్నన్నారు. సీఎం కేసీఆర్ దీవెనలతో సాగు నీటి ప్రాజెక్టులు, పైలెట్ ప్రాజెక్టులను తీసుకొచ్చానని చెప్పారు.ఐదేండ్ల పదవీలో ఓ పేదింటి రైతు బిడ్డగా అసెంబ్లీలో రైతు గొంతుగా నిలిచి పరిష్కరించాన్నన్నారు.

సీఎం కేసీఆర్ దీవెనలతో పైలెట్ ప్రాజెక్టులను తీసుకొచ్చి వ్యవసాయం పండుగలా చేశామన్నారు. విజన్‌తో ముందడుగు వేసి ఎస్సారెస్పీ, పాకాల , రంగయ చెరువు ప్రాజెక్టులతో బీడులుగా మారిన నేలల్లోకి నీళ్లు తీసుకొచ్చి శస్యశ్యామలం చేసి రెండుపంటల సంస్కృతి తీసుకొచ్చామన్నారు. ఫలితంగా నేడు రైతుల గుమ్ముల్లో ధాన్యం రాశులు నిండుకొని ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ ఇద్దరికి కాంట్రాక్టులు దక్కించుకవడం తప్పా మరో ఆలోచనే ఉండదన్నారు. వారి హయాంలో నిత్యం రాజకీయ ఘర్షణలు చోటుచేసుకొనేవనీ, పొరపాటున వారికి అవకాశం ఇస్తే ఊర్లల్లో ఘర్షణలు సృష్టిస్తారనన్నారు. ఈ ఐదేండ్లలో కక్ష్య సాధింపులకు తావులేకుండా శాంతియుత వాతవరణంలో అభివృద్ధిలో ముందడుగువేశామని తెలిపారు. పరిపూర్ణ విజన్‌తో రెండు దశాబ్దాలకు పునాదులు వేశామన్నారు. మిగిలిపోయిన అభివృద్ధి పనులు ముందుకు సాగాలంటే మరోమారు తనకు అవకాశం ఇవ్వాలన్నారు. ఉద్యానవన పరిశోధన కేంద్రం, మెడికల్ కళాశాల ఏర్పాటు, పట్టణంలో వివిధ దశలలో ఉన్న పనులు ముందుకు కొనసాగాల్సిన అవసరం ఉందని గుర్తించాలన్నారు. జాతీయ పార్టీల అభ్యర్థులుగా చెప్పుకొనే మిగతా ఇద్దరు కాంట్రాక్టులు తప్ప మరోఆలోచన ఉండదని విమర్శించారు. మాధన్నపేట మినీ ట్యాంకు పనులు చేయకుండా అభివృద్ధిని అడ్డుకున్నారన్నారు. కేసీఆర్ విడుదల చేసిన మెనిఫెస్టోతో ఊరూ వాడా పండుగలు చేసుకొన్నారని, త్వరలో నర్సంపేట నియోజకవర్గ ప్రత్యేక మెనిఫెస్టోను విడుదల చేసి ఇంటింటికీ పంపిణీ చేసిప్రజల ఆశీర్వాదం కోరుతామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టనున్న కొత్త ఆలోచనలకు ప్రజలు మద్దతుగా నిల్వాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, నల్లా మనోహర్ రెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, దార్ల రమాదేవి, రాణాప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

గంజాయి రవాణా ముఠా అరెస్ట్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ నుండి మహారాష్ట్రకు గంజాయి అక్రమ రవాణా పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠా లోని ఇద్దరిని టాస్క్ ఫోర్స్, ఎల్కతుర్తి పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన ముఠా సభ్యుల నుండి పోలీసులు రూ.75లక్షల విలువగల మూడు వందలకి లోల గంజాయిని పోలీసులు స్వాదినం చేసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో మధ్యప్రదేశ్ రాష్ట్రం పూస్, కార్గావ్ జిల్లాకు చెందిన కోలి రాజా వర్మ (23) , మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లా అకుల్‌దేడకు చెందిన పార్టిల్ నామ్‌దేవ్ (51) చెందిన వారు కాగా రాహుల్ సబులే, శుభం గోతీరామ్ సబులే, శేషుకుమార్ ప్రస్తుతం పరారిలో వున్నారు. ఈ అరెస్ట్ సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ.. గంజాయిలో అక్రమ రవాణా పాల్పడు తున్న ముఠా సులభంగా డబ్బు సంపాదించలానే ఆలోచనతో ప్రస్తుతం పరారీలో వున్న నిందితులుప్రస్తుతం పరారిలో వున్న నిందితులు సూచనల మేరకు పోలీసులకు గంజాయితో పట్టుబడిన నిందితులు ఇద్దరు ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతంలోమూడు వందల కిలోల గంజా యిని కొనుగోలు చేసిదానిని రెండుకిలోల ప్యాకెట్ల రూపం తయారు చేసి పోలీసులకు చిక్కకుండా గంజాయిని రవాణా చేసేందుకు గంజా యి ప్యాకెట్లను గంజాయి రవాణా కు వినియోగిస్తున్న డిసియం వ్యాన్ పై ఏర్పాటు చేసిన షెడ్‌పై ఎవరికీ అనుమానం రాకుండా గంజాయి ప్యాకెట్ల ను ఇంటి పై కప్పు మీద పెంకులు అమర్చినట్లుగా గంజాయి ప్యాకెట్లను అమర్చివాటిమీద తాడిపత్రితో మూసి వేసి నిందితులు గంజాయిని మహారాష్ట్రకు తరలిస్తున్న క్రమంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమా చారం రావడంతో అప్రమత్తమైన పోలీసులు సోమవారం ఉదయం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పెంచికలపేట వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద టాస్క్ ఫోర్స్, స్థానిక ఎల్కతుర్తి పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో గంజాయి రవాణా చేస్తున్న సదరు డిసియం వ్యాన్ పోలీసులు తనిఖీలు చేపట్టారు.

ఈ తనిఖీలోవ్యాన్ రిజిస్ట్రేషన్ పత్రాల్లోని వాహనం తయారీ నంబర్‌కు వాహనం ఇంజన్‌పై వున్న నంబర్ కు తేడా గుర్తించిన పోలీసులు డిసియం వాహనంను క్షుణ్ణంగా తనిఖీచేయగా పోలీసుల నుసైతం ఆశ్చర్యానికి గురిచేస్తూ నిం దితులు గంజాయి ప్యాకెట్లను వ్యాన్ షెడ్ పైన రహస్యంగా అమర్చడం గమనించిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు గంజాయి రవాణాకు పాల్పడుతున్నట్లుగా అంగీకరించారు. గంజాయి స్మగర్ల ను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, కాజీపేట ఏసీపీ పి.డేవిడ్‌రాజ్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ పెండ్యాలా దేవేందర్, ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్, ఎల్కతుర్తి ఎస్. ఐ రాజ్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ శరత్ కుమార్, ఏఏఓ సల్మాన్ పాషా, టాస్క్ ఫోర్స్ హెడ్‌కానిస్టేబుల్ అశోక్, స్వర్ణలత, కానిస్టేబుళ్ళు సత్యనారాయణ, దయసాగర్, కిరణ్, కరుణాకర్, సాంబరాజు, గౌతం, సతీష్ కుమార్, నాగరాజు, శ్రావణకుమార్, ఎల్కతుర్తి పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించారు.


పీఎంఎస్ఎస్‌వై ఆస్పత్రిలో అనస్థీషియా దినోత్సవం



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రపంచ అనస్తీసియా డేను పురస్కరించుకొని సోమవారం కాకతీ య మెడికల్ కాలేజీ ఆవరణం లోనీ పిఎంఎస్ఎస్‌వై సూపర్ స్పెషలిటీ హస్పిటల్‌లో వరల్డ్ అనస్తీసియా డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనస్తీసియా ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతరావు, అసోసి యేట్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్‌లు కేక్‌కట్ చేసిన అనంతరం కార్య క్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 1846 సంవత్సరం అక్టోబర్ 16 నా డబ్ల్యుటిజిమోర్టన్ ఎటువంటి నొప్పిలేకుండా ఆపరేషన్ చేయడం జరిగింది కాబట్టి అక్టోబర్ 16న వరల్డ్ అనస్తీషియా డే గా చేసుకోవడం జరుగుతుందన్నారు. అనస్తీసియా మందు శస్త్ర చికిత్సలను విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందని శస్త్ర చికిత్స చేసుకునే రోగుల పాలిట వరప్రదాయనీయ నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనాస్తిషియా అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నాగరాజు, సాగర్, పద్మావతి, స్ఫూర్తి, శ్రీనివాస్‌నాయక్, హస్పిటల్ డాక్టర్స్ సజన్, రితీష్, కిరణ్ కుమార్ హస్పిటల్ ఆర్ ఎం ఓ డాక్టర్ అభిలాష్,,హస్పిటల్ నర్సింగ్ సూపర్ డెంట్ సుశీల, మరియు హస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష గాజులతో అర్చన



నవతెలంగాణ-మట్టెవాడ

గోవిందరాజ స్వామి గుట్ట ప్రవేశం ద్వారం వద్ద కొలువై ఉన్న స్వ యంభు భైరవి భైరవ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు రెండోరోజు తారా సరస్వతి అలంకారంలో కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్ దంపతులు లక్షగాజులతో సర్వాంగ సుందరంగా అలంకరించి పూజలు నిర్వహించారు. స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనగా కార్పొరేటర్ మాట్లాడుతూ శక్తి స్వరూపి అయిన అమ్మ మనందరినీ చల్లగ కాపాడుతుంది. కొలిచిన వారికి కొంగు బంగారమై కోరికలు తీరు స్తుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో గుండు సుదర్శన్ శ్రీకాంత్, పోలెపాక యాకూబ్, కొమ్ముల సుకుమార్, కట్కూరు సుధాకర్, పోలేపాకశరత్, కట్కూరి రాజేష్, మహిళలు ధనలక్ష్మి, స్వర్ణలత, కల్పన, వాణి, అరుణ, సుజాత, శ్రీదేవి, సుమలత, జ్యోతి, సింధు, అబ్బనికుంట నుండి భవానిమాతలు పాల్గొన్నారు.

సుమన్ కుటుంబానికి మిత్రుల చేయూత



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోనిచింతనెక్కొం డకు చెందిన చెవుల పెల్లి సుమన్ గత కొంతకాలం క్రితం కరోనా కా రణంగా మృతి చెందారు. ఈ క్రమంలో ఆయన స్నేహితులు సోమవారం సుమన్ కుటుంబ సభ్యులైన వారి భా ర్య ఉష, కుమారుడికి మొత్తము రూ.1లక్షను ఆయన స్నేహితులైన స్థా నిక సర్పంచ్ గటిక సుష్మ మహేష్ మిగతా స్నేహితులతో కలిసి ఫిక్స్‌డ్ డిపాజిట్ బుక్‌ను అందజేశారు.

ఈ కార్యక్రమంలో స్నేహి తులు సురేష్, నగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



- పంటల ధరల నిర్ణయం కమిషన్‌ను ఏర్పాటు చేయాలి
- మార్కెట్ కమిటీల్లో రైతులకు అవకాశం కల్పించాలి
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఇసంపెల్లి బాబు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ జిల్లాలో మిర్చి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఇసంపల్లి బాబు అన్నారు. సోమవారం శివనగర్ ఏసిరెడ్డి నగర్ రఘునాథ్ భవన్ లోని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం లింగాల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఇసంపల్లి బాబు మాట్లాడుతూ పంటలకు రైతులకు బీమా సౌకర్యం కల్పించాలని 75 సంవత్సరాల వయసు గల రైతులకు రైతు బీమా వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రం కేంద్ర ఫసల్ బీమా నుండి బయటికి రావడంతో రాష్ట్రం సొంత పంటల బీమా పథకాన్ని ఏర్పాటు చేసి అమలు చేయాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలలో రైతులకు అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్రంలో పంటల ధర నిర్ణయానికి కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమ లు ఏర్పాటును ప్రభుత్వం ప్రోత్సహించాలని తద్వారా రైతుకు లాభంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పశు వైద్యశాలలు పెంచాలని మొబైల్ పశువైద్యశాలపై దృష్టి సాధించాలన్నారు. నాణ్యతలేని విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆ తరువాత కంపెనీల నుండి వసూలు చేసుకోవాలన్నారు. వ్యవసాయ పరిశోధన కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయుటకు శాస్త్రజ్ఞులను కేటాయిస్తూ, సకాలంలో నిధులను విడుదల చేయాలన్నారు. బ్యాంకులు తమ వ్యాపార ధనంలో 40శాతం పంటరు ణాలు దీర్ఘకాలిక రుణాలు ఇవ్వాలన్నారు. నాణ్యత గ ల ఎరువులు క్రిమిసంహారక మందులు విత్తనాలు వ్యవసాయ మార్కెట్ల ద్వారా అందించాలన్నారు.

కౌలు రైతులను గుర్తించి రుణ అర్హత కార్డులు ఇవ్వాలని పంట రుణాలు పంటల బీమా రైతు బీమా ప్రభుత్వ పథకాలను రైతులకు వర్తింపజేయాలన్నారు. పోడు భూములు సాగు చేస్తున్న వారందరికీ పట్టాలు ఇచ్చి ప్రభుత్వ పథకాలను అమలు చేయాలన్నారు. సహకార సంఘాలకు బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి బలోపేతం చేయాలనికోరారు. 60 ఏళ్ల నిండిన ప్రతిరైతుకు నెలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వకు గోదాముల సౌకర్యం కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఓదెల రాజయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాలోతు సాగర్, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ప్రత్యూష ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దుర్గయ్య రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోరబోయిన కుమారస్వామి జిల్లా కమిటీ సభ్యుడు వేములపల్లి ఓదెలు, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొక్క చిరంజీవి డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బేతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏజీబీఎస్సీలో ఆర్డీఎఫ్ విద్యార్థికి సీటు

పర్వతగిరి : మండలంలోని కల్లెడ వనిత అచ్చుత పాయ్ జూనియర్ కళాశాలలో బిపిసి పూర్తి చేసిన పి.ఉజ్వల 974/1000 మార్కులు సాధించింది. ఎంసెట్‌లో ఉత్తమ ప్రతిభతో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ వ్యవసాయ యూనివర్సిటీ పరిధిలోని వరంగల్ వ్యవసాయ కళాశాలలో క్యాంపస్‌లో అడ్మిషన్ పొందిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్ సోమవారం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు ఏట ఏకాంబరం, శ్రీలత, శ్రీరామ్ మూర్తి, అశోక్, మహేందర్‌రెడ్డి, మైపాల్ రెడ్డి ,శ్రీనివాస్, రమేష్, దేవేందర్, సత్యనారాయణ, నాగరాజు, మహేష్, మౌనిక, కమలేష్‌లు అభినందించారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 17,18 తేదీల్లో కరీంనగర్ జిల్లాలో జరుగుతున్న రాష్ట్రస్థాయి యోగా పోటీలకు నగరంలోని 14వ డివిజన్ రెడ్డిపాలెం ఇన్ఫాంట్ జీసస్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈసందర్భంగా సోమవారం ఇన్ఫాంట్ జీసస్ కాన్వెంట్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ కృపమరియా మాట్లాడుతూ తెలంగాణ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలలో తమ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు కిరీటి, సద్విన్, అద్విత్ బాలివన్,రాజ్‌వరుణ్‌లు ఎంపికయ్యారని తెలిపారు. ఈసందర్భంగా పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ కృపా మరియా, వరంగల్ జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షుడు కమలాకర్, తదితరులు అభినందించారు.

బీఆర్ఎస్ నాయకుల హర్షం

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డికి సీఎం కేసీఆర్ బీఫాం అందజేయడంతో ఆ పార్టీ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సం దర్భంగా ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమానికి మేలు చేసేలా ఉందని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు.

విష రహిత ఆహార ఉత్పత్తుల సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

విషరహిత ఆహార ఉత్పత్తుల సాధన కోసం కృషి చేయాలని పంజాబ్ ఖేతీ విరాసత్ మిషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఉమేంద్రదత్ వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. మండలంలోని అనంతసాగర్ స్కూల్ఆఫ్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం లో ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా అంత ర్జాతీయ మిల్లెట్ సంవత్సరం-2023ను పురస్కరించుకొని సేవ్ ది ఫుడ్ విత్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీపై ఒకరోజు నేషనల్ సింపోజియం నిర్వహించారు. ఎస్సార్ యూనివర్సిటీ చాన్స్‌లర్ ఎ.వరదారెడ్డి, సింపోజియంను ప్రారంభించి శాస్త్రీయ సమాజంలో అభివృద్ధి చెందుతున్న అధునాతన ఆహార ఉత్పత్తుల సాంకేతికతలను దృష్టిలో పెట్టుకొని నిపుణుల మధ్య సమాచారం మార్పిడికి ఈ సింపోజియం ఒక వేదికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనరెడ్డి, డాక్టర్ వి.మహేష్, డీన్ ఫ్యాకల్టీ సుదర్శనం, హెడ్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ తల్లీసాధు, జి.శ్రీకర్‌రెడ్డి, డాక్టర్ వి.నాగేంద్రం,సుచిత్‌కుమార్, సాయిదివ్య, స్వాతియాదవ్‌లు పాల్గొన్నారు.

కిట్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సాక్ హ్యుమానిటీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహానగరంలోని పలు ప్రాంతాల్లో ఆహారాన్ని పంపిణీ చేశారు. కార్యనిర్వాహక సాక్ అధ్యాపక బందంను, సాక్ హ్యుమానిటీ క్లబ్ విద్యార్థినీ విద్యార్థులను ఇట్టి కీలక సామాజిక బాధ్యతను గుర్తెరిగి " ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆహార పంపిణీ కార్యక్రమంను నిర్వహించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, కిట్స్ విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ వి.శంకర్, అసోసియేట్ డీన్, ఎస్ఎ, ఎం.నర్సింహారావు, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి అండ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, ఫ్యాకల్టీ ఇంచార్జి డాక్టర్ సి. శ్రీనివాసరావు, క్లబ్ విద్యార్థి ప్రతినిధులు ప్రణవ్‌చంద్ర, ఎండీ.జైద్, తేజ, ఎ.రాహుల్ రెడ్డి, అక్షిత, విశ్వతేజ, శతి, కార్తిక, గోపికృష్ణ పాల్గొన్నారు.

దారిదోపిడి దొంగల అరెస్టు

- ద్విచక్ర వాహనం, నగదు స్వాధీనం



నవతెలంగాణ-హసన్‌పర్తి

గత మూడు నెలలుగా దారి దోపిడికి పాల్పడుతూ పలుచోట్ల దొంగతనాలు చేసిన ముగ్గురు నిందితుల ను చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసినట్లు కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజు తెలిపారు. హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అధ్య క్షతన నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజు నిందితుల వివరాలను వెల్లడించారు. వరంగల్ నగర పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా ఆదేశాల మేరకు డీసీపీ బారీ సూచనల మేరకు రాత్రి వేళలో దోపిడీలకు పాల్పడుతున్న పరకాల మండలం కా మరెడ్డిపల్లికి చెందిన తిక్క యశ్వంత్ (పద్మాక్షికాలనీ, హనుమకొండ), క రీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం శాయంపేటకు చెందిన దరంగు ల అనిల్ (పద్మాక్షికాలనీ, హనుమకొండ), హనుమకొండ బాలసము ద్రంకు చెందిన కుమ్మరి రాజేష్‌లు ద్విచక్రవాహనంపై తిరుగుతూ గత మూడునెలల నుంచి హైవేపై సంచరిస్తున్నటువంటి లారీలను ఆపి నిద్రిస్తున్నవారిపై విచక్షణ రహితంగా దాడిచేసి వారి వద్ద నుండి నగదు, స్మార్ట్ మొబైల్ ఫోన్స్‌ను చోరీ చేసే ముగ్గురు ముఠా సభ్యులను హసన్‌పర్తి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కేసులను చేదించారు. హసన్‌పర్తి చెరువు కట్ట వద్ద ఉన్నటువంటి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వద్ద నిద్రిస్తున్నటువంటి సిబ్బంది దగ్గరి నుండి పడుకున్నప్పుడు వారి పాకెట్స్‌ని కట్ చేసి వారి మొబైల్ ఫోన్స్ దొంగతనం చేసిన దాని గురించి హసన్‌పర్తి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 322/2023 కేసు నమోదు చేశారు. ఈ కేసుని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి పోలీసులు సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు డీసీపీ బారీ పర్యవేక్షణలో, కాజీపేట ఏసీబీ డేవిడ్ రాజ్ నేతృత్వంలో హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి ఒక స్పెషల్ టీంను ఫామ్ చేసి ఈ నిందితుల ను అందుబాటులో ఉన్నటువంటి టెక్నాలజీని ఉపయోగించుకొని 24 గంటల్లో చేధించారు. వీరిని పట్టుకున్న అనంతరం విచారణలో భాగంగా వీరు గత రెండు నెలల పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు కోమటిపల్లి టోల్ ప్లాజా దగ్గర నిద్రిస్తున్నటువంటి ఒక లారీలోకి వీరు అక్రమంగా ప్రవేశించి దాని అద్దమును కట్‌చేసి అందులో నిద్రిస్తున్నటు డ్రైవర్ పాకెట్ ని కట్‌చేసే క్రమంలో డ్రైవర్‌లేవడంతో వీరు వెంటనే అతడిపై రాళ్లతో దాడి చేసి రూ.35వేలు, స్మార్ట్ ఫోన్ దొంగిలించి అక్కడి నుంచి వీరు పరారవుతారు. ఈ ఘటనలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా మరో దోపిడీ చింతగట్టు ప్రదేశంలో చేశారు. మరొక సంఘటనలో టోల్ గేట్ ఓఆర్ఆర్ బ్రిడ్జి పైన ఇంకొక లారీని ఆపి అతనిని కొట్టి అతని వద్ద నుండి స్మార్ట్ ఫోన్ రూ.30 వేల నగదు దొంగిలించారు. వీరు చెప్పిన వివరాల ప్రకారం వీరు రాత్రి వేళలో టీఎస్ 10 ఏడీ 4753 నెంబరు గల 180 సీసీ పల్సర్‌బైక్‌పై గస్తీ తిరుగుతూ నిర్మానుష్య ప్రాంతాలలో సంచరిస్తున్న ఒంటరి వ్యక్తులపై దాడిచేసి వారికి సంబంధించినటువంటి నగదు, మొబైల్ ఫోన్స్ దొంగిలించడం ఎవరైనా ఎదురు తిరిగితే వారిపై విచక్షణ రహితంగా దాడి చేయడం చేసేవారు. ఈ యొక్క కేసులు ఛేదించడంలో ప్రతిభ చూపినటువంటి కాజీపేట్ సబ్ డివిజన్ ఏసిపి డేవిడ్ రాజ్, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, ఎస్సై రాజు, ఏఎఓ సల్మాన్ ఫాషా, ఐటీ కోర్ టీమ్ నగేష్, క్రైం కానిస్టేబుల్ క్రాంతికుమార్, మధులను వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అభినందించారు.

బతుకమ్మ సంబరాల్లో ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి



నవతెలంగాణ-ఆత్మకూర్

గౌరమ్మను, బతుకమ్మలను మహిళలుఎంతో భక్తిశ్రద్దలతో పూజిస్తారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ముందుగా జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు ఇంటికి వెళ్లి అక్కడ మహిళలను తీసుకొని గ్రామపంచాయతీ వద్దకు వచ్చారు. అనంతరం సర్పంచ్ సావురే కమల రాజేశ్వరరావు ఇంటికి వెళ్లి బతుకమ్మను తీసుకొని గ్రామ పంచాయతీ వద్దకు వచ్చిన చల్లా జ్యోతి తోటి మహిళలతో బతుకమ్మ ఎత్తుకొని గ్రామమంతా పర్యటించారు. గ్రామ పంచాయతీ ముందు పెద్ద ఎత్తున బతుకమ్మలను పెట్టుకుని కోలాటం ఆడారు. మూడవరోజు పెద్దాపురం గ్రామంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహిళలందరూ తప్పకుండా తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవాలని పిలుపు నిచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సైరాజేష్‌రెడ్డి, గీసుగొండ ఎస్సై శ్వేతా బందోబస్తు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎన్కతాళ్ళ రవీందర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ నిమ్మగడ్డ వెంకన్న, లేతాకుల సంజీవరెడ్డి,బొల్లోజు కుమారస్వామి, రేవూరి సుధాకర్ రెడ్డి, కాంతాల కేశవరెడ్డి, సర్పంచ్‌లు విజయ అం శాలరెడ్డి, అర్షం బలరాం, అర్షం వరుణ్ గాంధీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగింది : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగిందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్ అన్నారు. సోమవారం హనుమకొండలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చేతుల మీదుగా బీఫామ్ తీసుకోవడం జరిగిందని పార్టీ ఏకార్యక్రమానికి పిలుపునిచ్చిన, ఉద్యమ సమయంలోనైనా, ఎప్పుడైనా నాకు అన్ని రకాలుగా మనోధైర్యమిస్తూ నాగెలుపులో భాగస్వాములై పనిచేస్తున్నటువంటి ప్రతి బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు ఎంతో విశ్వాసంతోని నిత్యంమమేకమై నన్ను ఆశీర్వదిస్తున్నారన్నారు. పార్టీ మేనిఫెస్టో విడుదల చేయగానే ప్రజలందరూ తమ ఆనందాన్ని వెలిబుచ్చరని తెలి పారు. వారి బతుకుల్లో వెలుగు నింపేందుకే ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటిని గడప గడపకు తీసుకెళ్లవలసినటువంటి బాధ్యత ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పైన ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆనాటి ఉద్యమ నేత సీఎం కేసీఆర్ నాయకత్వంలో గత తొమ్మిదేళ్లుగా అనేక సంక్షేమ పథకాల్లో అభివద్ధి పదంలో తెలంగాణ రాష్ట్రం సాగుతుందని, అలాగే భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని అమలు చేస్తూ అన్నివర్గాల కోసం అహర్నిశలు కష్టపడుతున్నటువంటి నాయకుడు కేసీఆర్ అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు అయి నాకానీ అంబేద్కర్ విగ్రహందళితవాడల్లో కూడాపెట్టలేక పోయారని, సమైక్య రాష్ట్రంలో అనేక విధాలుగా ఇబ్బందులు పడ్డామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఒకవైపు అభివద్ధి మరొకవైపు సంక్షేమంతో దేశంలో ఎక్కడా లేని పథకాలను తీసుకొచ్చినటువంటి ఘనత మానవతావాది కేసీఆర్ అన్నారు. ఉ మరొక మారు ప్రజలకు ఉపయోగపడే పథకాలు ఈ మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని, 2018 ఎలక్షన్ సమయంలో కాంగ్రెస్ అమలుకు సాధ్యం కాని పథకాలను మేనిఫెస్టోలో పెట్టి,రూపకల్పన చేసినా కూడా ప్రజలు నమ్మలేదని, బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించి మరొకసారి అవకాశం ఇచ్చారని అన్నారు. ఈసారి కూడా మూడవసారి తెలంగాణ రాష్ట్ర అభివద్ధి కోసం, సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీకి అధిక సీట్లు వస్తాయనే ధీమాను వ్యక్తం చేశారు. ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసరా పెన్షన్లను మొదటి సంవత్సరం రూ. 3016, ప్రతి సంవత్సరం 500 పెంచుతూ రూ.5016 ఇస్తామని అన్నారు.

ప్రతి రేషన్ కార్డు ఉన్నటువంటి వారికి సన్నబియ్యం ఇవ్వడమే కాకుండా వికలాంగులకు రూ. 4016 లు ఇంతకు ముందు ఇచ్చామని, వాటిని రూ.6వేలకు పెంచడం జరిగిందని అన్నారు. ఇంతకుముందు రైతుబంధు పదివేల రూపాయలు ఉంటే ఇప్పుడు రూ.16000 చేశారని, అర్హులైన నిరుపేద పేదలందరికీ నెలకు రూపాయలు మూడు వే లు అందిస్తామని అన్నారు. లబ్దిదారులు, జర్నలిస్టు మిత్రులకు రూ.400లకే గ్యాస్ అందిస్తామన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రతిపక్ష పార్టీలైనటువంటి కాంగ్రెస్,బిజెపి పార్టీలు ప్రభుత్వంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ పైన అనేక విమర్శలు చేస్తున్నారని, ప్రజలు వాటిని గమనిస్తున్నారని అన్నారు. ప్రజలకు కష్టమొచ్చిన నాయకుడిని కాపాడుకుంటారే తప్ప,ఎన్నికల్లో మాత్రమే కనబడే వ్యక్తిని గుర్తించారని ఈ సందర్భంగా తెలిపారు. ఒక నాయకుడు గడియారాలు పంచవచ్చు, మరొక నాయకుడు కుక్కర్లు పంచి ప్రజలకు మభ్య పెట్టవచ్చు కానీ ప్రజలు తమకు పని చేసే నాయకుడిని ఎన్నుకుంటారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైనటువంటి వారందరికీ కూడాబీమాను పెంచడం జరి గిందన్నారు. అసైన్డ్ భూములు కలవారికి పట్టాలు ఇస్తా నని చెప్పారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్ష పార్టీలకు గట్టిగా బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మర్రి యాదవరెడ్డి, శివశంకర్, ఈగ మల్లేశం, కేశవరె డ్డి, సంపత్ రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్,సోనీ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభించిన దాస్యం

ఎన్జీవోస్ కాలనీ : హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ ప్రచారాన్ని ప్రారం భించారు. వడ్డేపల్లి లోని గ్రామ దేవత పోచ్చమ్మతల్లి దీవెనలు తల్లిదండ్రులు రంగయ్య శీలోత్రదేవి ఆశీస్సులతో ఎన్నికల ప్రచారాన్ని సోమవారం 58, 60వ డివిజన్లలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత నియోజకవర్గాన్ని పది రెట్లు అభివద్ధి చేసి పదేళ్లలో ప్రతి ఇంటికి సంక్షే మాన్ని అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది అన్నారు. ప్రతి ముఖంలో సంతోషం చూడాలన్నాదే బీఆర్ఎస్ లక్ష్యమని ప్రస్తుత పథకాలను కొనసాగించడంతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివద్ధి, సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో రూపకల్పన చేసిందన్నారు.

కారు గుర్తు కు ఓటేసి తెలంగాణలో సీఎం కేసీఆర్ చేపట్టే అభివద్ధి, సంక్షేమ పాలన కొనసా గిద్దాం అన్నారు. ఎక్కడైనా ఓటుకు నోటు అడుగుతారు కానీ నాకు మాత్రం ఓటుతో పాటు ఎన్నికల ఖర్చులకు నోటుఇస్తున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలను ఎల్లప్పుడూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని స్పష్టం చేశారు. ఎన్నికల అనగానే ప్రతిపక్ష పార్టీలు లేనిపోని విమర్శలు చేస్తారని ఎట్టి పరిస్థితుల్లో వారి మాటలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియో జకవర్గ కన్వీనర్ జనార్ధన్, కార్పొరేటర్లు అభినవ్ భాస్కర్, లోహిత రాజు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డాంబర్ మిల్లులోపడి గుడిసెవాసి దుర్మరణం



నవతెలంగాణ-మట్టెవాడ

యాజమాన్యం నిర్లక్ష్యం ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. పనిచేసి కుటుంబాన్ని సాకుతున్న పెద్ద దిక్కు డాంబర్ తయారు చేసే మిల్లులో పడి ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబం వీధిన పడింది. వివరాల్లోకి వెళితే ఖిలావరంగల్ మండలం జక్కలొద్దీ ప్రాంతంలోని ప్రగతి నగర్లో నివసిస్తున్న గుడిసెవాసి చేలకల పెల్లి ఎల్లయ్య (50) వరంగల్ జిల్లా కరీమాబాద్ ఉరుసుగుట్ట ప్రాంతంలో గల శ్రీలక్ష్మి మెటల్స్ అండ్ బిల్డర్స్ డంబర్ తయారీ కంపెనీలో రోజువారి కూలీగా పనిలోకి వెళ్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం పనిలోకి వెళ్లిన ఎల్లయ్య డాంబర్ మిల్లులో పనిచేస్తున్న క్రమంలో డాంబర్ తయారు చేసే మిల్లు మిషినరి బెల్టులో ఎల్లయ్య ఎడమ చేయి ప్రమాదవశాత్తు పడింది. దీంతో బెల్టు చేతినిలాక్కొని వెళ్లగా మిల్లులోకి వెళ్ళి ఇరుక్కున్న ఎల్లయ్య పెద్దగా కేకలు వేసాడు అది గమనించిన మిల్ ఆపరేటర్ మిషనరీని ఆపి, కొన ఊపిరితో కొట్టుకుంటున్న ఎల్లయ్యను మిగతా కూలీల సహాయంతో మిల్లులో నుండి బయటికి తీసి దగ్గర్లోని బాలాజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ బాలాజీ ఆసుపత్రి వారు ఎంజీఎం కు సిఫారసు చేయడంతో ఎంజిఎంకు తరలిస్తున్న క్రమంలో ఎల్లయ్య మార్గమధ్యలోనే చనిపోయినట్లు ఎంజిఎం ఆసుపత్రి వైద్యులు దవీకరించారు. బెల్టులో పడ్డ ఎల్లయ్య ఎడమచేయి నుజ్జునుజ్జు అయి తీవ్ర రక్తస్రావం అవడంతో చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. చనిపోయిన ఎల్లయ్య స్వస్థలం సంగెం మండలం గాంధీ నగర్ కాగా బ్రతుకు తెరువు కోసం నగరానికి వచ్చి ప్రగతి నగర్లో గుడిసె వేసుకుని జీవిస్తున్నాడు.

కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు కోల్పోవడంతో ఆయనపై ఆధారపడ్డ భార్య ఇద్దరు కుమారులు దిక్కులేనివారు అయ్యారు. డాంబరు మిల్లులో రక్షణ చర్యలు లేకపోవడంమే ప్రమాదానికి కారణమై ఎల్లయ్య చనిపోయాడని తోటి కూలీలు మండిపడుతున్నారు.

యాజమాన్యం నష్టపరిహారం

చెల్లించాలి: సిఐటియు జిల్లా అధ్యక్షులు మాలోత్ సాగర్

కూలి పని చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్న ఎల్లయ్య మరణానికి కారణం ముమ్మాటికి శ్రీ లక్ష్మీ డాంబర్ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యమే అని సిఐటియు వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్ అన్నారు. డాంబర్ మిల్లులో పడి చనిపోయిన గుడిసె వాసి ఎల్లయ్య పార్థివ దేహాన్ని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి క్యాజువాలిటీలో సందర్శించిన ఆయన మాట్లాడుతూ కూలి పని చేసుకోవాలని పోషిస్తున్న మరణంతో కుటుంబం పడ్డదని ఉండడానికి నిలువ నీడ లేకపోవడంతో ప్రకతి నగర్లో గుడిసె వేసుకొని జీవిస్తున్నాయి కుటుంబాన్ని అదుకోవాలనీ 30 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించాలని లేని పక్షంలో చనిపోయిన ఐలయ్య పార్థివ దేహం తో ఫ్యాక్టరీ ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

దోపిడి పాలన అంతమే ఉద్యమకారుల పంతం

- ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ వెంకటనారాయణ



నవతెలంగాణ-హన్మకొండ

సబ్బండ వర్గాల పోరాటం, త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో అన్ని వర్గాలను మోసం చేసిన కల్వకుంట్ల ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని, వారి పాలనను అంతం చేయడమే ఉద్యమకారుల పంతం కావాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్రచైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ పుల్లూరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఉద్యమకారుల వేదిక కరపత్రాలను విడుదలచేసి మాట్లాడారు. కెసిఆర్ దుష్ట పాలనకు వ్యతరేకంగా గత రెండేళ్లుగా పౌరసమాజం పోరాటం చేస్తుందని ఆ సంఘాలతో కలిసి తెలంగాణ ఉద్యమ వేదిక కలిసి ఐక్య ఉద్యమాలు చేస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడ కెసిఆర్ ఎన్నో తప్పులు చేశాడని రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు అన్ని భరించామని తెలంగాణ వచ్చిన తర్వాత కెసిఆర్ కుటుంబ నిర్ణయమే ప్రజాస్వామ్యమైందని కెసిఆర్ కుటుంబంతో పాటు వారి కుల ఆధిపత్యంలో రాష్ట్రం దోపిడి గురైందని అలాంటి దుష్ట పాలనను గద్దెదించడానికి వ్యక్తిపాలనకు బిన్నమైన ప్రజాస్వామిక కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ గెలిచిన తర్వాత తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చకుండా గ తంలాగానే తప్పులు చేస్తే మరో విప్లవం పెల్లుబికిలుతుందని అన్నారు. 90శాతం ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని చూస్తున్నారని ప్రజలను ప్రలోభాలకు గురిచేయడలో ఆరితేరిన కెసిఆర్ కుట్రల పట్ల పౌర సంఘాలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అవినీతి దోపిడి పాలన పట్ల నిరుద్యోగులను, మహిళలను, రైతులను, ప్రజలను చైతన్యం చేయడానికి ఉద్యమకారులు గ్రామాలకు తరలాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ జిలుకర శ్రీనివాస్, సోమ రామమూర్తి, సాయిని నరేందర్, చింతకింది కుమారస్వామి, బనుక సిద్ధిరాజ్ యాదవ్, అకినపల్లి వెంకటేశ్వర్లు, చిల్ల రాజేంద్రప్రసాద్, యాదగిరి చారి, పటేల్ వనజ, సద్గుణ, సుమలత, కోండ్ర నర్సింగరావు, కూనూరు రంజిత్ గౌడ్, రాచకొండ ప్రవీణ్ కుమార్, నున్న అప్పారావు, ముంజాల బిక్షపతి, చాపర్తి కుమారస్వామి, మంద వీరస్వామి, తాడిషెట్టి క్రాంతి, డాక్టర్ కె.వీరాస్వామి, సాంబరాజు మల్లేష్, చేపూరి ఓదెలు, సంజీవ, బొనగాని యాదగిరి గౌడ్, నలిగింటి చంద్రమౌళి, రాజ్ మహ్మద్, నల్లెల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్క్స్, అంబేడ్కర్‌లు మన మార్గదర్శకులు



నవతెలంగాణ-హన్మకొండ

లాల్‌నీల్ మైత్రి వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో మన మార్గదర్శకులు పుస్తకావిష్కరణ సభ కన్వీనర్ చంద్రమౌళి అధ్యక్షతన వరంగల్ ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగింది. ఈ పుస్తకాన్ని విద్యావేత్త గంట రామ్‌రెడ్డి ఆవిష్కరించారు ప్రధాన భక్తుగా విచ్చేసిన నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అబ్దుల్ నూర్‌బాషా మాట్లాడుతూ కమ్యూనిస్టులు అంబేద్కర్ స్ట్రీలు కలిసి పని చేయవలసిన ఆవశ్యకతను వివరించారు మార్క్స్‌కి కులం తెలుసు, అంబేద్కర్‌కు వర్గం తెలుసునన్నారు ఆ తరువాత అది అనువంశిక కుల వ్యవస్థగా గణిభవించిందని అన్నారు భారత దేశంలో కులం పుట్టుక వలస వచ్చిన ఆర్యులు కారణమని ప్రస్తుతం కులం సమ్మతిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు కులం పుట్టుకకు ఏఏ కారణమే దానికి ధ్వంసం చేయాలని మార్క్స్ అన్నాడని పేర్కొన్నారు. మతోన్మాదం వెర్రితలలు వేస్తున్న ప్రస్తుతరణంలో కమ్యూనిస్టులు అంబేద్కర్‌వాదులు కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేషనల్ వైస్ చైర్మన్ గోపీనాథ్ మాట్లాడుతూ భారతీయ సమాజం బలహీన వర్గ సమాజంలో ఉందన్నారు. నీవు ఏ కులంలో పుడతావన్నది కాకతాలేయం కానీ నీ పెంపకం మాత్రం కాలిక్యులేటర్ అని అన్నారు. కమ్యూనిస్టు అంబేద్కర్లో కలిసి పని చేస్తూ రిలీజియన్ పాసింజర్ని ఎదు ర్కోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. మైత్రి వేదిక రాష్ట్ర నాయకులు భిక్షమయ్య మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం ప్రమాదకరంగా మారిందని దళిత బహుజన ముస్లిం క్రైస్తవులపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. నేడు భారత రాజకీయాలలో లాలు ఆవశ్యకతను వివరించారు. లాల్ నీల్ మైత్రి వేదిక రాష్ట్ర నాయకులు రేఖా చంద్రశేఖర రావు మాట్లాడుతూ వివరించారు.


మార్క్స్- అంబేద్కర్ మన మార్గదర్శకులు పుస్తకాన్ని విశ్లేషించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీపీఎం నాయకులు చక్రపాణి, సిపిఐ నాయకులు రాజమౌళి, ఎంసిపిఐ నాయకులు హంసారెడ్డి మాట్లాడుతూ వామపక్ష సంఘాలు కలిసికట్టుగా మతోన్మాదాన్ని ఎదుర్కొనవలసిన అవసరం ఉందని వివరించారు. లాల్ నీల్ మైత్రి వేదిక కషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో లాల్ వేదిక హనుమకొండ కన్వీనర్ రవీందర్, పౌర నందన వేదిక నాయకులు శంకర్ రావు, నాయకులు బ్రహ్మాచారి, మాస్ సావిత్రి, జయశ్రీ, ప్రకాష్ గజ్జల ,స్వరూప, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బెల్ట్ షాపులు ఎవరు నిర్వహించద్దని హెచ్చరికలు జారీ చేసిన యదేచ్ఛగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై సీఐ రవి రాజు దాడులు చేసి మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం రాత్రి ఆత్మకూరు మండలం అక్కంపేటలో మహమ్మద్ సాధిక్ అనే వ్యక్తి బెల్ట్ షాప్ నిర్వహిస్తుండగా సీఐ రవిరాజు పోలీసులతో దాడి చేసి 16,380 రూపాయల విలువ గల మద్యం స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేస్తామని సీఐతెలిపారు. ఎవరైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎస్ఐ రాజేష్‌రెడ్డి, కలీం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


జాతీయ రగ్బీ పోటీలకు సాయిశృతి



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠ శాలలో 9వ తరగతి చదువు తున్న మోరే సాయి శృతి రగ్బీ రాష్ట్రస్థాయి క్రీడలలో అత్యుత్త మ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి క్రీడపోటీలకు ఎంపికై నట్లు పీఈటి కరిత తెలిపారు. ఇటీవల తొర్రూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో సాయిశృతితోపాటు జుంగా అర్చన పాల్గొంది. రాష్ట్రస్థాయి క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సాయిశృతిని నవంబర్ మొదటి వారంలో జరగనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీలకు జట్టు కోచ్ ఎంపిక చేశారు. ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, పిఈటి కరిత, ఉపాధ్యాయులు అభినందించారు. జాతీయస్థాయి క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.

ఏకశిలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆడపడుచుల ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ ఉత్సవాలను మంగళవారం హనుమాన్‌నగర్ ఏకశిల మహిళ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రకరకాల పూలను సేకరించి బతుకమ్మలను అలంకరించి పాఠశాల ఆవరణలో బతుకమ్మ ఆటను చప్పట్లతో సాంప్రదాయ ఉయ్యాల పాటలు ఆలపిస్తూ ఆనోందోత్సాహల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యా సంస్థల చైర్మెన్ గౌరు తిరుపతిరెడ్డి విద్యార్థులనుద్దేశించి బతుకమ్మ పండుగ ప్రాముఖ్యత, విశిష్టతను ఆరోగ్య విషయాలను వివరించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జితేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పశు సంరక్షణతోనే రైతుకు మేలైన ఆదాయం

నవతెలంగాణ-హసన్‌పర్తి

పశు సంరక్షణతోనే రైతుకు మేలైన ఆదాయమని పశువైద్యాధికారి డాక్టర్ డి.భగీరథ అన్నారు. మండలంలోని దేశాయిపేటలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం, దమ్మన్నపేట పశువైద్యాధికారులు డాక్టర్ భగీరథ, డాక్టర్ రాజేందర్‌నాయక్‌ల పర్యవేక్షణలో 49 పాడి పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కా ర్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ వై.రాజేశ్వర్‌రావు, గోపాలమిత్రలు గూ డు రాజేష్‌గౌడ్, ఎం.అనిల్, పశువైద్య సిబ్బంది రవళి, పూర్ణచందర్, ఇంటాస్, అలెంబిక్ రెప్రంజేటీటీవ్‌లు బుచ్చయ్య, శ్రీకాంత్, పాడి రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
3
మంగళవారం అక్టోబర్ 17, 2023 www.navatelangana.com

కడియం ప్రచార రథాలు ప్రారంభం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి నివాసంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఎన్నికల ప్రచార రథాలను లను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బెలిదే వేంకన్న, మత్స్య పరిశ్రమ శాఖ జిల్లా డైరెక్టర్ బూర్ల శంకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కడియం యువసేన గ్రామ శాఖ అధ్యక్షులు నీల సోమన్న, గాండ్ల రాజు, పెసరు సారయ్య, గట్టు శరత్ మునిగెల రవి, సంపత్, మహేష్, నీల రాజుకుమార్, శ్రీనివాస్, సాంబరాజు, అంబటి కిషన్ రాజు, బూర్ల రాజు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రీ దేవి ఆలంకరణలో చండిక అమ్మవారు

నవతెలంగాణ-పాలకుర్తి:



శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సోమవారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మేళతాళాలు, ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా నిర్వహించారు.రెండవ రోజు చండిక అమ్మవారు అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి చండీ హెూమం నిర్వహించారు. భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు.ఈ కార్యాలయంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్చకులు, భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

నా ప్రాణం పోయినా ధరణిని తొలగించం











- అధికారంలోకి వచ్చిన నెలలో చేర్యాలను డివిజన్‌గా చేసుకుందాం
- ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- గులాబీ కండువా కప్పకున్న పొన్నాల

నవతెలంగాణ-జనగామ/వరంగల్ ప్రాంతీయప్రతినిధి

రైతు భూమికి రక్షణగా ఉన్న ధరణిని నా ప్రాణం పోయినా తొలగించేది లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. సోమావారం జనగామ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎర్పాటు గ్రౌండ్‌లో నిర్వహించిన జనగామ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్య మంత్రి పాల్గొని మాట్లాడారు. త్వరలో నిర్వహించనున్న ఎన్నికల్లో ప్రజలు ఆగం కావొద్దని ఆలోచించి ఒటు వేయాలని ప్రజలకు సూచించారు. ఇప్పటి వరకే ప్రజల వద్దకు వచ్చి ఆపద మాటలు నాలుగు మాటలు మాట్లాడి తర్వాతా మాయం అయితారన్నారు. కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ ప్రాంత ప్రజలకు కరెంట్ కష్టాలు వచ్చాయన్నారు. వీరి కాలంలోనే కరెంట్ మోటర్లు కాలిపోయి రైతులు అన్నమో రామచంద్ర చందంగా రందిల్లేవరాన్నారు. నేడు 24 గంటల కరెంటుతో రైతు సంతోషంగా ఉన్నారన్నారు. చేర్యాల ప్రాంత ప్రజల కోరిక మేరకు అదికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా మార్చుతామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు జనగామ ప్రాంతం వచ్చినప్పుడు బచ్చనపేటలో నీటి కరువు, ప్రజల తాగు నీటి సమస్యను చూసి కంటతడి పెట్టుకున్నాని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. దేవాదుల ద్వారా జనగామ ప్రాంత ప్రజలు సరిపడ సాగు, తాగు నీరు అందుతుందన్నారు. జనగామ జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకున్నామని, నర్సింగ్ కళాశాల, ప్యారమెడికల్ కళాశాల ఆందులో బాగంగానే త్వరలో మంజూరవుతాయన్నారు. నిరుద్యో సమస్య తొలగి పోయేలా నిరుద్యోగలు నిండుగా ఉపాది అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇరవై నాలుగు గంటలు తమతోనే ఉంటాడని తనను గెలిపించుకోని జనగామ నియోజక వర్గ ప్రజల సమస్యలు తీర్చుకోవచ్చన్నారు. రాజేశ్వర్ రెడ్డి జనగామ ప్రాంతానికి నీరటి కాడులా పనిచేస్తారన్నారు. ఇప్పటికే జనగామ ప్రాంతంలో ఉమ్మడి జిల్లాలో లేని విదంగా వడ్లు పండుతున్నాయన్నారు. ఈ ప్రాంతాన్ని మరింత అభివృ చేసుకునేందుకు బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేవాదుల, మల్లన్నసాగర్, తపాస్ పల్లి రిజర్వాయర్ల ద్వారా ఈ ప్రాంతానికి అవసరమైన నీటిని అంధిస్తామన్నారు. ప్రగతి ప్రణాళిక వేసుకోని జనగామ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.ఇప్పటికే రాష్ట్రంలో 25 లక్షల మందికి ఐటి ఉద్యోగు కల్పించామన్నారు. నిరుద్యోగులకు ఉపాద కల్పన కార్యక్రమం కొనసాగిస్తూ పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో బీసీ మందు, దళిత బందు కార్యక్రమాలు నిరంతర ప్రక్రియలా కొనసాగుతాయన్నారు. మ్యానిఫెస్టోలో తెలిపిన ప్రతి అంశాలన్నీ బీఆర్ఎస్ పార్టీ తూచాతప్పకుండా అమలు చేస్తుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆసించి మోసపోయిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య గులాభి కండువ కప్పుకున్నారు. పొన్నాలతో పాటు తమ అనుచరులకు సీఎం కేసీఆర్ గులాబి కండువ కప్పి బీఆర్ఎస్‌లోకి స్వాగతించారు. బీజేపీ నేత జనగామ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతా రెడ్డి, బిజేపీ జనగమా మున్సిపల్ ప్రస్తున్న కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్‌తో పాటు మరికొంత మందికి సీఎం కేసీఆర్ పార్టీ కండువ కప్పి బీఆర్ఎస్‌లోకి స్వాగతించారు. ఈ సందర్భంగా పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆద్వర్యంలో మరింత అభివృద్ధిని కాంక్షించి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జనగామ నియోజర వర్గ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్‌రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ బొడకుంట వేంకటేశ్వర్లు, నాయకులు మండల శ్రీరాములు, జల్లి సిద్దయ్య, మధు, మున్సిపల్ చైర్‌పర్సన్ పి జమున తదితరులు పాల్గొన్నారు.

● 12 నియోజకవర్గాల్లో గెలుస్తం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

జనగామ జిల్లాలోని 3 నియోజకవర్గాలతోపాటు ఉమ్మడి వరంగల్‌లోని 12 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులే గెలుస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. జనగామపై అందరి కంటే సీఎం కేసీఆర్‌కే అధిక ప్రేమ వుంటదన్నారు. మిమ్మల్ని చూసే మాకు ఓటేస్తరన్నారు.

● గెలిపిస్తే పెద్ద పాలేరుగా పనిచేస్తా : పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిస్తే పెద్ద పాలేరుగా పనిచేస్తానని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి హామినిచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచాక చీటకోడూరు రిజర్వాయర్ ద్వారా జనగామ వాసులకు తాగునీరందిస్తానన్నారు. జనగామలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని సీఎంను కోరారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా చేయాలని, నర్సింగ్ కాలేజీ, పారా మెడికల్ కాలేజీ, వెటర్నరీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయాలన్నారు.

● ఆలస్యంగా సీఎం పర్యటన

సీఎం కేసీఆర్ బహిరంగసభ మధ్యాహ్నం 2.00 గంటలకు జరగాల్సి వుండగా, సాయంత్రం 4.00 గంటలకు వేదిక వద్దకు సీఎం చేరుకున్నారు. 22 నిమిషాలపాటు సీఎం ప్రసంగించారు. కాంగ్రెస్, బిజెపిలపై ఘాటైన విమర్శలు సైతం ఎక్కుపెట్టకపోవడం గమనార్హం. సాదాసీదాగా మాట్లాడి, జనగామ నియోజకవర్గానికి పలు హామిలను ఇచ్చి తిరిగి వెళ్లారు.

● విపక్ష నేతల ముందస్తు అరెస్టులు

సీఎం కేసీఆర్ ఎన్నికలప్రచార సభ నేపథ్యంలో జనగామ పోలీసులు నియోజకవర్గంలోని విపక్ష నేతలను పలువురిని హౌజ్ అరెస్ట్ చేశారు. పలువురు నేతలను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, బిజెపి అధ్యక్షులు ఆరుట్ల దశమంతరెడ్డి, సిపిఐ నేతలను అదుపులోకి తీసుకున్నారు.

● తెలంగాణ అంటేనే కెసిఆర్

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

తెలంగాణ అంటేనే సీఎం కేసీఆర్ అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి నగిరి రెడ్డి అన్నారు. సోమవారం జనగామలో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాంలో అభివద్ధి సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. 60 ఏళ్లుగా అభివద్ధికి నోచుకోని తెలంగాణను సీఎం కేసీఆర్ సస్యశ్యామలంగా మార్చారని తెలిపారు. జనగామ ప్రాంత ప్రజల కోరిక మేరకు జనగామను జిల్లా కేంద్రంగా ప్రకటించాడని మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందని తెలిపారు. రాష్ట్ర ఎదుగుదలకు శ్రమిస్తున్న సీఎం కేసీఆర్ దేశం ఎదుగుదలకు శ్రీకారం చుడుతున్నాడని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పల్ల రాజేశ్వర్ రెడ్డి జనగామ ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నారని, ప్రజలు ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

మృతుడి కుటుంబానికి మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుగురు వీరసోములు ఆదివారం అనారోగ్యంతో మరణించగా సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వీరసోములు మతిదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ఆదుకుంటానని అన్నారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,బొమ్మెర గ్రామ రైతు కోఆర్డినేటర్ ధార శంకరయ్య, గ్రామ ఉపసర్పంచ్ శివరాత్రి సుధాకర్,పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జోగు గోపి,గ్రామ పార్టీ శాఖ అధ్యక్షులు మాజీ రంగినేని సత్యనారాయణ రావు,పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి జంపాల రాజు, సోమయ్య, శివరాత్రి సోమన్న, ఏనుగుతల కష్ణ, మంద ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.

నెరవేరని ఎన్నికల హామీ

● అసంపూర్తి గానే రైతు రుణమాఫీ

నవతెలంగాణ-పాలకుర్తిరూరల్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రతిష్టాత్మకంగా అమలు చేయ తలపెట్టిన రైతుల రుణమాఫీ మొదటిసారి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల లక్ష రూపాయల రుణమాఫీని నాలుగు సంవత్సరాల లో నాలుగు విడతలుగా అమలుతో పూర్తి చేసింది. తిరిగి రెండోసారి అధికారంలోకి వచ్చే ముందు రైతుబంధు, రైతుల రుణమాఫీని హామీ లతో అధికారంలోకి వచ్చినది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు సంవత్సరాల కాలం అనంతరం గత మూడు నెలల క్రితం రుణమాఫీని ప్రారంభించినది. దాదాపు 60 శాతం వరకు రైతులకు రుణమాఫీ అమలు కాగా ఇటీవల ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో రుణమాఫీ ప్రక్రియ ఆగిపోయినది. రుణమాఫీ అమలుకాని రైతులు ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వము రైతు రుణమాఫీ చేస్తుందన్న ఆశతో గత నాలుగు సంవత్సరాలుగా రైతులు బ్యాంకులకు రుణము చెల్లించలేదు. తద్వారా లక్ష రూపాయలు రుణం ఉన్న రైతుకు రెండు లక్షల వరకు ఈమధ్య కాలంలో పెరిగిందని రైతులు ఆవేదనలో ఉన్నారు. కనీసం లక్ష రూపాయలు అయినా మాఫీ అవుతుందన్న ఆశ ఎన్నికల కోడ్ తో నిరాశ కావడంతో రుణమాఫీ అయిద్దన్న ఆశ నిరాశగా మిగిలిందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

నిరుపేద ప్రజలకు అభివృద్ధే సీఎం కెసిఆర్ లక్ష్యం

నవతెలంగాణ-లింగాలఘనపురం



నిరుపేద, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించారని క్లస్టర్ ఇంచార్జీ దుంబాల భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గౌడ్ భవనం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు,గ్రామ శాఖ అధ్యక్షులు కేమిడీ యాదగిరి అధ్యక్షతన, క్లస్టర్ ఇంచార్జిలు దుంబాల భాస్కర్ రెడ్డి, కత్తుల శ్రీపాల్ రెడ్డి (గుమ్మడి వెల్లి సర్పంచ్), కాటం విజయ కుమారస్వామి (బండ్ల గూడెం సర్పంచ్), మల్ల శ్రీశైలం (పీఏసీఎస్ చైర్మన్), గవ్వల మల్లేశం,కారం పురి చంద్రయ్య, ఎడ్ల రాజు, ఏదునూరి వీరన్న, ఆధ్వర్యంలో బూత్ కమిటీలను నియమించడం జరిగింది... ఈ యొక్క కార్యక్రమం లో లింగాల గణపురం బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలం లోని కళ్లెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మబ్బు కనకయ్య, మార్పు శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


నవతెలంగాణ-జఫర్‌గడ్



బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని క్లస్టర్ ఇంచార్జ్ ఇల్లెందుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి,మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు (కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని తీగారం గ్రామంలో, సర్పంచ్ గోనే జయపాల్ రెడ్డి అధ్యక్షతన, నిర్వహించినబూత్ కమిటీ సమావేశం లో, క్లస్టర్ ఇంచార్జీ ఇల్లందుల శ్రీనివాస్ పాల్గొని, తీగారం బూత్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలు వివరించాలని తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కడియం శ్రీహరి లక్ష ఓట్ల మెజార్టీ తో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ గోనె జయపాల్ రెడ్డి, ఎం.పీ.టీ.సీ గోనె సంధ్యారాణి రాజేష్, రైతు కోఆర్డినేటర్ గడ్డం రవీందర్,మాజీ సర్పంచ్ ఎలమకంటి స్వామి, కడియం యువసేన మరియు కడియం సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు ఎల్మకంటి నాగరాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సముద్రాల కుమారస్వామి,ఎస్సీ సెల్ మండల కార్యదర్శి కలకోట యాదగిరి, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఉద్దమారి ప్రభాకర్, ఎరుకల రాజు,కలకోట సురేందర్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కలకోట శ్రీనివాస్, వార్డు మెంబర్లు ఎరుకల శ్రీనివాస్, నర్సింగోజు తిరుమల చారి, సోమ్లా నాయక్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోనె శ్రీధర్, పెండ్లి రవి, పెండ్లి భాస్కర్, కలకోట రజనీకాంత్, మండల ఐలయ్య, మండల రాజు కలకోట జ్యోతి, ఎల్మకంటి శ్రీకాంత్ మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గొర్రెల కోసం డీడీలు చెల్లించాం.. గొల్ల కురుమలకు గొర్రెలను అందించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



గొర్రెల కోసం డీడీలు చెల్లించి ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ గొర్రెల యూనిట్లు అందించ లేదని గొల్ల కురుమలు మండల పశు వైద్యాధికారి శశాంక్ రెడ్డిని కలిసి ఆవేదన చెందారు. సోమవారం మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన గొల్ల కురుమలు నాయకుడు జిట్టబోయిన సమ్మయ్య మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో గొర్రెల కొనుగోలుకు ప్రతి ఒక్కరం ఒక యూనిట్కు సుమారుగా 43750 వేలు డిడి లు చెల్లించామని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చిన ఐదు గొర్రెల యూనిట్లను అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు మాత్రమే పంచుకున్నారని తెలిపారు. డీడీలు చెల్లించిన మా పరిస్థితి ఏమిటని పశు వైద్యాధికారిని ప్రశ్నించారు. గొర్రెల కోసం డీడీలు చెల్లించినప్పటికీ గొర్రెలను అందించకుండా అధికార పార్టీ నాయకులు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులకు గొర్రెల యూనిట్లను అందిస్తే మాతో డీడీలు ఎందుకు చెల్లించుకున్నారని ప్రశ్నించారు. గొర్రెల యూనిట్లు ఇవ్వకపోయినా చెల్లించిన డీడీలను వాపస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ యాదవులు , గొర్రెల కాపర్లు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

- నియోజకవర్గ ఇన్‌ఛార్జ ఝాన్సీ రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీ నుండి 70 కుటుంబాలు



కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా సంక్షేమ పాలన అందించడం ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 70 కుటుంబాలు ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోరాడు తెచ్చుకున్న తెలంగాణను బీఆర్ఎస్ పార్టీ అప్పుల తెలంగాణగా మార్చిందని ఆమె విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని రాష్ట్రంలో వచ్చేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు . కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఇంటింటికి ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొమరయ్య, ఆ పార్టీ నాయకులు నెమరుగోమ్ముల వెంగళరావు, పోగు ఆంజనేయులు, మజ్జిగ శ్రీశైలం, డాక్టర్ జి వై సోమయ్య, మాజీ సర్పంచ్ బండి పెల్లి మణమ్మ ,వార్డ్ సభ్యులు నాగమ్మ,బండి పెల్లి శారద, పోగు చిరంజీవి, అంజయ్య, గొల్ల ఆగయ్య, నరసయ్య, పల్లె పరశురాఏఎములు, భార్గవ్, మాజీ ఉప సర్పంచ్ బోడిగే బండమల్లు,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నోడల్ అధికారులకు శిక్షణ తరగతులు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఎన్నికల నోడల్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధ్యక్షతన సాంకేతికపరమైన అంశాలపై శిక్షణను ఇచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే ఎన్నికల కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించి శిక్షణను ఇచ్చామని, ఎన్నికలలో పోటీ చేసే వివిధ పార్టీలకు సంబంధించిన అభ్యరర్దులు ప్రచార అనుమతుల కోసం ఎన్నికల సంఘం ఐ.టి. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వివిధ యాప్లను ప్రవేశపెట్టిందని, ఆయా యాప్లపై ప్రత్యేక శిక్షణను ఇవ్వాలని సంబంధిత ట్రైనింగ్ నోడల్క్షిధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలోని పాలకుర్తి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ రిటర్నింగ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాలలో పోలింగ్ బూతుల పరిశీలన చేసి కావల్సిన అన్ని మౌళిక వసతులు కల్పించాలని, అట్టి నివేదికలను తనకు సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల విధులకు సంబంధించి ప్రతి పనిని పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, ఎన్నికల నోడల్ అధికారులు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

ముద్రణ వివరాలను సమర్పించాలి : సహాయ ఎన్నికల అధికారి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్, డిజిటల్ ఫ్లెక్సీ దుకాణాల యాజమానులు ఎన్నికలకు సంబంధించిన ముద్రణలు, ప్రింట్ వివరాలను జిల్లా ఎన్నికల కార్యాలయంలో సమర్పించాలని జిల్లా ఎన్నికల సహాయ అధికారి సుహాసిని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మిని సమావేశ మందిరంలో ఆమె జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్, డిజిటల్ ఫ్లెక్సీ దుకాణాల యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 తెలంగాణ శాసన సభ ఎన్నికల సందర్భంగా జిల్లాలో వివిధ పార్టీలకు సంబంధించిన ముద్రణలు, ప్రచార సామాగ్రి, ప్రింటింగ్ ఫ్లెక్సీలు, హెూర్డింగ్స్, కరపత్రాలు తదితర వాటిని ముద్రించి ఉంటే అట్టి సమాచారాన్ని, బిల్లులను కూడా ఎన్నికల అధికారి కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. సకాలంలో సమర్పించని ఎడల చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనల మేరకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశాల ప్రకారం ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్న పరశు రాములు, ప్రింటింగ్ ప్రెస్ యాజమానులు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఇమాముద్దీన్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సభల దృష్ట్యా అరెస్టులు చేయడం అప్రజాస్వామికం

నవతెలంగాణ-జనగామ



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సభలను దృష్టిలో పెట్టుకొని ప్రతిపక్షాల నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డితో పాటు జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ లను అక్రమంగా గహనిర్బంధం చేయడం జరిగింది. అలాగే జాఫర్ గార్డులో రాపర్తి సోమన్న తో పాటు మరొకరిని అరెస్టు చేసి విడుదల చేశారు.ఈ సందర్భంగా మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జిల్లా కలెక్టర్ ఎన్నికల కోడ్‌ను సక్రమంగా అమలు చేయాలన్నారు.ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కెసిఆర్ జనగామలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ ఎన్నికల బహిరంగ సభకు విచ్చేస్తున్న సందర్భంగా అప్రజాస్వామికంగా జనగామ జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రతిపక్ష పార్టీల నాయకులను కార్యకర్తలను నిన్న రాత్రి నుండి వివిధ మండల పోలీస్ స్టేషన్ లొ అరెస్టు చేసి నిర్బంధించడం సరి అయింది కాదన్నారు. ఇప్పటికైనా రాజ్యాంగ బద్ధంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అరెస్టులు ద్వారా ప్రజా అభిప్రాయాలను మార్చలేరన్నారు.

బీ-ఫారం అందుకున్న రెడ్యా..

నవతెలంగాణ-చిన్నగూడూరు/మరిపెడ



డోర్నకల్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కు బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా సోమవారం ప్రగతి భవన్ లో బీ- ఫారం అందుకున్నారు. ఈ సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాలలో బీఆర్ఎస్ శ్రేణులు ఆనందోత్సవాల మధ్య స్వీట్లు పంచి బాణాసంచా పేల్చి ఆనందాన్ని పంచుకున్నారు.

మాజీ హోం మంత్రి జానారెడ్డిని కలిసిన మహబూబాబాద్ నాయకులు

నవతెలంగాణ-గూడూరు



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ హెూం శాఖ మంత్రి వర్యులు కుందూరు జానా రెడ్డి హైదరాబాదులో నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు మహబూబాబాద్ నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించినారు నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి రెడ్డి ,జిల్లా పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ,,మహు-బాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళీ నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టి వెంకన్న ,గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు తదితరులు పాల్గొన్నారు.

శంకరన్న జోరు.. క్యాడర్‌లో హుషారు..

- బీఫామ్ ఇచ్చిన కెసిఆర్..
- బీఫారంతో మానుకోట చేరిన శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

నాయకులలో గుసగుసలు... క్యాడర్లో అనుమానాలు.. మేధావి వర్గంలో సందేహాలు.. కాంగ్రెస్ నెగిటివ్ ప్రచారం ... అధికార యంత్రాంగంలో చులకన .. టికెట్ ప్రకటించినప్పటికీ బీఫామ్ ఇస్తారో లేదో అని అనేక సందిగ్ధాలు వెరసి అందరి అనుమానాలు సందేహాలు గుసగుసలు నెగిటివ్ ప్రచారాలు అలాగని ఎలా ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ బీఫారం పొందారు సోమవారం సాయంత్రం శంకర్ నాయక్ అత్యంత ఇష్టమైన రోజు సోమవారం రోజు హైదరాబాద్ ప్రగతిభవన్ లో కేసీఆర్ నుంచి శంకర్ నాయక్ తన ఏం చేస్తే నీకు కలిసి శంకర్ నాయక్ చేతుల మీదుగా బీఫారం ఉంది ఆశీర్వాదం తీసుకున్నారు శంకర్ నాయక్ డౌట్ వద్దు గెలుపు మనదే హ్యాట్రిక్ సాధిస్తాం గెలిచిరావలంటూ శంకర్ నాయక్ను కెసిఆర్ ఆశీర్వదించి పంపారు శంకర్ నాయక్ కేసీఆర్ ఇచ్చిన భరోసాతో అత్యంత ఉత్సాహంతో జోరుగా మానుకోట బాట పట్టారు మొదటినుంచి శంకర్ నాయక్



పై టికెట్ ఇవ్వద్దంటూ సొంత పార్టీలోనే కొంతమంది ప్రచారం నిర్వహించారు మామిడి తోటల్లో రహస్యమంతనాలు బహిరంగ లీక్ లో ఇచ్చారు ఎక్కడ చూసినా శంకర్ నాయక్ పైన ప్రచారం టికెట్ వస్తుందో అంటూ వాదోపవాదాలు చర్చలు నిర్వహించారు శంకర్ నాయక్ కు కేసీఆర్ టికెట్ ఇవ్వకూడదు అనేక ప్రచారాలు నిర్వహించారు టికెట్ ప్రకటించిన తర్వాత బీఫామ్ కూడా ఇవ్వకూడదు అంటూ రహస్య మంతనాలు వేగుల సమాచారాలు లేఖలు పంపారు అందరి అంచనాలు తలకిందులు చేస్తూ టికెటు నాదే బి ఫామ్ నాదే గెలుపు నాదే అంటూ శంకర్ నాయక్ ధీమాగా ఉన్నారు ఎవరు ఏమి అన్నా ఎలాంటి ప్రచారం నిర్వహించినా తొనా కా కుండా బె నక కుండా ని కార్స్ అయిన కార్యకర్తలారా నమ్మిన బంటు లాగా కెసిఆర్ ఆదేశాలే శిరోధార్యం అంటూ నిలిచిపోయారు శంకర్ నాయక్ వినయ విధేయతలకు కేసీఆర్ బీఫారం ఇవ్వక తప్పలేదు విరసి నీ వెనక నేనున్నానంటూ గెలుపు మనదే అంటూ ధీమాగా పంపించారు బీఫారం తీసుకొని మానుకోటకు వచ్చిన శంకర్ నాయక్ గులాబీ శ్రేణులు భారీగా స్వాగతం పలికారు నెల్లికుదురు మండలం కాచికల్లు నుండి వయా నెల్లికుదురు మీదుగా మహబూబాబాద్ వరకు భారీగా స్వాగత కార్యక్రమాలు చేపట్టారు పూలదండలు టపాసులతో స్వాగతం పలికారు టిఆర్ఎస్ లో టికెట్టు బీఫారం సిద్ధం కావడంతో కాంగ్రెస్లో అయోమయం నెలకొంది ఇంకా కాంగ్రెస్ అభ్యర్థి ఖరారు కాకపోవడం నియోజకవర్గంలో అయోమయంగా ఉంది ఏదేమప్పటికీ బీఆర్ఎస్ లో శంకర్ నాయక్ టికెట్ పై ఊహాగానాలకు తెరపడింది.

నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి దయాకర్ రావు కృషి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎర్రబెల్లి దయాకర్ రావు కృషి ఎనలేనిదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు సోమవారం మండలంలోని గోపాలగిరి చెరపాలెం చీకటాయపాలెం కంటాయిపాలెం గ్రామాలలో టిఆర్ఎస్ ముఖ్యకార్ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు కాకిరాల హరిప్రసాద్ జడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్, రామసేన కష్ణ కిషోర్ రెడ్డి పార్టీ అధ్యక్షులు సీతారాములు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఆయా గ్రామాల్లో కొన్ని కోట్ల రూపాయల తో అభివద్ధి పనులు చేశారు, మళ్ళీ కెసిఆర్ సీఎం అయితే సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ ఈ సంవత్సరం ఎన్నికల మేనిఫెస్టో పేర్కొన్నట్టు కూడా హామీలను నెరవేస్తారని తెలియజేయడం జరిగింది తెలంగాణ ఇంటి పార్టీ అయినా బిఆర్ఎస్ కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు తండ కిష్టయ్య, తండా రామస్వామి, అనంతరెడ్డి, యాకన్న భాస్కర్ ఎంపిటిసిలు కిరణ్ అలివేలు, దేవమ్మ సర్పంచులు శ్రీపాల్ రెడ్డి, సరోజన ,నాగలక్ష్మి ,శ్రీనివాస్ ,ఇన్చార్జులు అనిల్ రాయశెట్టి వెంకన్న నకరకంటూ రైతుబంధు అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు మహిళలు ఆయా కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

నేడు మండలంలో కాంగ్రెస్ సంకల్ప యాత్ర

నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించే కాంగ్రెస్ సంకల్ప యాత్ర, జెండా ఆవిష్కరణకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నేడు ఉదయం 8:30 గంటలకు చిన్నవంగర, 10 గంటలకు చిట్యాల, సాయంత్రం 5 గంటలకు బొమ్మకల్లు గ్రామాల్లో కాంగ్రెస్ సంకల్ప యాత్ర, జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. సంకల్ప యాత్రకు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-గూడూరు



మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నుండి బీఫామ్ తీసుకొని గూడూరుకు చేరుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. సోమవారం రాత్రి గూడూరు మండలంలో ప్రవేశించగానే మరిమిట్ట గ్రామస్తులు మహిళలు మంగళ హారతులతో, మండలానికి చెందిన ముఖ్య పార్టీ నాయకులు స్వాగతం పలికారు బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. తదుపరి గూడూరు మండ లంలోని పార్టీ కార్యాలయం చేరుకొని పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ గెలుపు కోసం కృషి చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈకార్యక్రమంలో గూడూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, ఎమ్మెల్యే తనయుడు సూర్యచంద్ర, గుండెంగా ఎంపిటిసి బోడ కిషన్, స్థానిక ముఖ్య నాయకులు కటార్ సింగ్, నరసింహ నాయక్, సోము నాయక్, కోడి రవి, ఎండి రహీం భాష, పెసర శివ సురేష్, స్థానిక ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

కార్మికుల సంక్షేమాన్ని ఎన్నికల మేనిఫెస్టో లో చేర్చని పార్టీ లను ఓడించాలి

నవతెలంగాణ-గార్ల



సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చని పార్టీలను త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి కార్మికుల కు పిలుపునిచ్చారు. స్థానిక మంగపతి రావు భవనంలో ఎస్ కే మౌలానా అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సిఐటియు మండల విస్తత స్థాయి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పేద,మధ్యతరగతి వర్గానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు చాలి చాలని వేతనాలతో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నప్పటికి పనికి తగిన వేతనాలు ఇవ్వడం లేదని, అంగనవాడీ, ఆశా లు,వివోఏలు వెట్టి చాకిరి చేస్తున్న కనీస వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వెలిబుచ్చారు.పొట్ట కూటి కోసం రోజు వారీగా పనుల కోసం అడ్డాల మీదకు అటు కేంద్రం లో బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కుల ను కాల రాస్తూ లేబర్ కోడ్ లను తెచ్చిందని, ఇటు రాష్ట్రంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం కార్మికుల కు తమ సమస్యలపై సమ్మెలు చేసే హక్కుల ను హరించే విధంగా నియంత పాలనా సాగిస్తుందని త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి, బిఆర్ ఎస్ పార్టీ లను చిత్తుగా ఓడించి, కార్మికుల కు అండగా ఉంటున్న పార్టీ లను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్,వివిధ రంగాల యూనియన్ మండల నాయకులు జడ శ్రీను, లాలు, రవీందర్, బిక్షం, అశోక్, వీరన్న శ్రీనివాస్, నాగమణి, ఉమా, లక్ష్మి, రామా తదితరులు పాల్గొన్నారు.

శిశు సంరక్షణకు అధిక ప్రాధాన్యత

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామీణ ప్రాంతాల లో నవజాత శిశు సంరక్షణకు వైద్య సిబ్బంది అధిక ప్రాథమిక ఇవ్వాలని డాక్టర్ అంబరీష కోరారు సోమవారం మహబూబాద్ ఐఎంయు హాల్లో ఆశా కార్యకర్తలకు వైద్య సిబ్బందికి ఇంటి వద్ద పిల్లల సంరక్షణ సంరక్షణ గురించి చేపట్టిన ఐదు రోజుల శిక్షణ తరగతులను డిఎంహెచ్వో ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో ఉన్న ఆశా కార్యకర్తలు అందరికి కూడా, శిశు సంరక్షణ చర్యలను గూర్చి, శిక్షణ ఇవ్వబడుతుందని, ముఖ్యంగా దీనిలో పుట్టిన పిల్లోడు నుంచి 15 నెలల వరకు చిన్నపిల్లల్లో వచ్చే వ్యాధులు, సంరక్షణ చర్యలు, ఇంటి వద్దనే ప్రసవం అయినా వారికి గహ సందర్శన ఏడు సార్లు చేయాలని,1,3,7,14,21,28,42 రోజులలో గహ సందర్శన చేయాలని ఆదేశించారు అదేవిధంగా హాస్పిటల్ లో ప్రసవం అయినవారికి ఆరు గహ సందర్శనలు చేయాలని,3,7,14,21,28,42 రోజుల్లో సందర్శించాలని, సూచించారు ఈ సందర్శనలో వయసుకు తగ్గ బరువు ఉన్నది చూడాలని, పోషకాహార లోపము రక్తహీనతయ ఏమైన ఉన్నాదా అని చూడాలని, ఏమైనా అనారోగ్య కారణాలు ఉన్నచో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంప్రదించాలని, ఆశా కార్యకర్తలకు ఈ శిక్షణలో నేర్పించబడుతుందని, పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, శిక్షకులు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సక్కుబాయి, సరోజన,పద్మ హెల్త్ సూపర్వైజర్లు, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ఎన్నికల నియమావళిని పాటిస్తూ ప్రింటింగ్ పబ్లిషర్స్ ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి: కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎన్నికల నియామావళికి అనుగుణంగా జిల్లాలోని ప్రింటింగ్ మరియు పబ్లిషర్లు ప్రత్యేక జాగ్రత్తలు పాటించి ముద్రణ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ తో కలిసి జిల్లాలోని ప్రింట్ మరియు పబ్లికేషన్స్ యాజమాన్యం తో ఎన్నికల నియమావళి పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రింటింగ్ అండ్ పబ్లికేషన్స్ యాజమాన్య ప్రతినిధులు ప్రతీ ఒక్కరు ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలు, ముద్రణలో ప్రింటింగ్ చేసే ముందు ఖచ్చితంగా (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ) జిల్లా పౌరసంబంధాల అధికారి ద్వారా అనుమతి తీసుకోవాలని, ఎన్ని పత్రాలు, ఎవరికోసం చేస్తున్నారు అన్నది తెలుసుకుంటూ కరపత్రాల ముద్రణ చేపట్టాలని అన్నారు. ఎన్నికల నియామావాలికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని, ప్రింటింగ్ చేసే వారి పూర్తి చేసిన వారి పూర్తి వివరాలతో కూడిన సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ ప్రింటింగ్ యాజమాన్యం వారి యొక్క పలు సందేహాలకు సమాధానం చెప్పారు. ఎలక్షన్ కు సంబంధించిన ప్రచురణ అభ్యర్థి, రాజకీయ పార్టీ ఖర్చు క్రిందకు వస్తుంది కావున ఎన్ని ప్రతులు ప్రింట్ చేశారు ఎవరికి చేశారో వారి యొక్క వివరాలను ఉంచుకోవాలని అన్నారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రింటింగ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎం.సి.సి.నోడల్ అధికారిణి నర్మద, ఎన్నికల వ్యయ నిర్వాహకులు డి.సీ.ఓ ఖుర్షీద్ మహబూబాబాద్, మరిపెడ, తొర్రూర్ మండలాల ప్రింటింగ్ ప్రథనిధులు పాల్గొన్నారు.

- వాహనాలను పకడ్బంధీగా తనిఖీలు నిర్వహించాలి

గూడూరు:

తనిఖీ కేంద్రాల వద్ద పకడ్బందీగా వాహనాలను తనిఖీలు చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు సోమవారం గూడూరు మండలంలో భూపతి పేట చెక్పోస్ట్ వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. వాహనాల రాకపోకలకు గమనించి గంటకు ఎన్ని వాహనాలు వెళుతున్నాయి అందులో ఫోర్ వీలర్లు,టూ వీలర్లు, ట్రాన్స్ పోర్ట్ వాహనాలకు సంబంధించిన రిజిష్టర్ ను తనిఖీ చేశారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులు ప్రతీ వాహనాన్ని వీడియోగ్రఫీతో తనిఖీ నిర్వహించాలని, వాహనాల తనిఖీ, జప్తు చేసినటువంటి నగదు,ఇతర సమాచారానికి సంబంధించిన రికార్డు సమాచారాన్ని, నిర్దిష్ట ఫార్మాట్ లలో సంబంధిత అధికారుల ద్వారా రోజువారీగా ఆర్వో కు పంపించాలని, ఆర్వో వాటిని పరిశీలించి భద్రపరచే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జప్తు చేసిన వాటికి రశీదు ఇవ్వాలని అన్నారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఇబ్బందులు కలుగకుండా అధికారులు మౌలిక సదుపాయాలను సమకూర్చాలని అన్నారు. రాత్రి సమయాలల్లో పలు జాగ్రత్తలతో తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఎన్నికల సిబ్బందికి సూచించారు.దసరా పండగ సెలవుల దష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతీ వాహనాన్ని తనిఖీ చేపట్టాలని, డబ్బు, మద్యం, రవాణాను అరికట్టాలని అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు గోడౌన్ లను తనిఖీ చేసి నివేదికలను పంపివ్వాలని, ఫంక్షన్ హాళ్ల యజమానుల యొక్క వివరాలు, ఫంక్షన్ హాళ్లలో ఏదైనా కార్యక్రమానికి సంబంధించి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సిందిగా అందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ల ను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డి.ఎస్పీ టి.సత్యనారాయణ, ఎన్నికల ఆర్వో/ ఆర్డీఓ ఎల్.అలివేలు, ఎం.సి.సి నోడల్ అధికారిణి నర్మద, గూడూరు తాసిల్దార్ ఎంఅశోక్ కుమార్ ఎంపీడీవో రోజా రాణి , సర్వేలయన్స్ అధికారి శోభన్, చైతన్య పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



- పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములతో అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు.ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వెలికట్ట, నాంచారి మడూరు గ్రామాల్లో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో వెలికట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్లకొండ వెంకట సాయిలు,బందు వెంకన్న, భోగ కమలాకర్,బంధు జంపన్న,సారన్న,బొచ్చు వెంకన్న లతో పాటు ఆయా పార్టీలకు చెందిన 300 మంది నాయకులు ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దయాకర్ రావుకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములతో పార్టీపై ప్రజల్లో అచెంచల విశ్వాసం ఏర్పడిందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్,వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉష,మహిళా మండల అధ్యక్షురాలు ప్రశాంతి,మహిళా మండల నాయకురాలు మాలోతు సునీత రాజేందర్, నాయకులు ఇమ్మడి శ్రీనివాస్, శ్యామకూరి సోమయ్య, కొమ్ము శ్రీనివాస్,జితేందర్ రెడ్డి,భాస్కర్ రాజు, దీకొండ మధు గౌడ్, పబ్బాల రాము, వాంకుడోత్ లాక్యా నాయక్, కనుకుంట్ల కుమార్, వడ్లకొండ కుమార్,నరేందర్ రెడ్డి,ధీకొండ సరిత, కుమార్,సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు పకడ్బంధీగా తనిఖీలు నిర్వహించాలి: కలెక్టర్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని కోరుకొండ పల్లి క్రాస్ రోడ్డు వద్ద మూడు రహదారుల కూడలి వద్ద కేసముద్రం, ఇనుగుర్తి వైపు వెళ్లే రహదారి తనిఖీ కేంద్రాన్ని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక సోమవారం పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లలో మహబూ బాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కేసముద్రం-ఇనుగుర్తి సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు కేంద్రాన్ని తనిఖీ చేశారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకి కేంద్రం వద్ద ఉన్న అన్ని రిజిస్టర్ లను పరిశీలించి అధికారులు తగు సూచనలు చేశారు. అధికారులు పటిష్టంగా తనిఖీలు చేయాలని సూచించారు ఈకార్యక్రమంలో డి.ఎస్.పి సత్యనారాయణ, సి.ఐ రమేష్ కేసముద్రం ఎస్సై తిరుపతి, కేసముద్రం తహసిల్దార్ దామోదర్, ఎంపీడీవో రవీంద్రరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు

నవతెలంగాణ-గార్ల



నవంబర్ 30వ తేదీన రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకా ఆరు గ్యారంటీ పథకాలు పక్కగా అమలు చేస్తామని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు భూక్యా స్రవంతి అన్నారు.మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకా చేపట్టే ఆరు గ్యారంటీ పథకాలను సోమవారం ఇంటింటికీ తిరిగి కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ కేంద్రం లో మోడి ప్రభుత్వం కార్పొరేట్ లకు,బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకొని పేద,మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని మరచిందని దుయ్యబట్టారు. ఎన్నో అకాంక్ష లతో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ రాష్ట్రం లో సియం కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఓరిగింది ఏమి లేదని విమర్శించారు.బిజెపి, బిఆర్ ఎస్ లు ఎన్ని కుట్రలు పన్నిన తెలంగాణ ప్రజల కోరిక మేరకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ని వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలోను, నియోజకవర్గం లోను ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బోడ మంగిలాల్,రాంజీ, మంజీ తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి సునీల్ రెడ్డి చేయూత అభినందనీయం

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలోని చిన్నవంగర గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠ మహేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ పాకనాటి సునీల్ రెడ్డి ఆర్థిక చేయూతను అందించడం అభినందనీయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. సోమవారం ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమమే పరమావధి పని చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ గౌడ కులస్తుల అభివృద్ధి కోసం అనేక సబ్సిడీ కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనతి కాలంలోనే పాలకుర్తి నియోజకవర్గ రూపురేఖలు మార్చారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో నాయకులు సమన్వయంతో పని చేయాలన్నారు. భారీ మెజార్టీయే లక్ష్యంగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ మేనిఫెస్టో ను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనర్సింహా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, మండల నాయకులు శ్రీరామ్ సుధీర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండపల్లి విజయ పాల్ రెడ్డి, నాయకులు జలగం శేఖర్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు అనపురం రవి గౌడ్, గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ గౌడ్, బొమ్మెర సోమన్న గౌడ్, యూత్ నాయకులు బొమ్మెర నగేష్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి చేరుకున్న పీఏసీఎస్ డైరెక్టర్ జెల్ల సోమయ్య

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్త పల్లికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు,స్థానిక సహకార సంఘం డైరెక్టర్ జెల్ల సోమయ్య ఆ పార్టీకి రాజీనామా చేసి సోమవారం హైదరాబాద్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నివాసంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పిఎసిఎస్ డైరెక్టర్ జల సోమయ్య తెలిపారు . ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ. గతంలో కూడా చిన్నప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ అభిమానిగా ఉండి పార్టీ అభివద్ధికి కషి చేశానని అన్నారు. దళిత అభివద్ధి కోసమే మధ్యలో టీఆర్ఎస్ పార్టీకి పోయానని అన్నారు కానీ ఇప్పుడు దానివల్ల ఫలితం లేకపోవడంతో దళితులను మోసం చేయవద్దు అనే ఉద్దేశంతో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విధానాలకు ఆకర్షితులై, సోనియా గాంధీ నేతత్వంలో ఆరు గ్యారెంటీ స్కీముల అమలు కు ఆకర్షితులై సొంత గూటిలోకి చేరినట్లు ఆయన తెలిపారు. ఇకపై నుండి కాంగ్రెస్ పార్టీ అభివద్ధి కోసం, పార్టీ రాష్ట్రంలో అధికారులకు వచ్చేందుకు తన శక్తివంచ లేకుండా కషి చేస్తానని హామీ ఇచ్చారు.తనతోపాటు మరో 20 మంది పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టల మురళి వారి అశోక్ రామచంద్రు శ్రీనివాస్ సోమయ్య వెంకన్న ఎల్లయ్య తో పాట కొంతమంది ఉన్నారు.

కష్ట కాలంలో కాంగ్రెస్ జెండా మోసిన వారికే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-గార్ల



గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికి కష్ట కాలంలో పార్టీ ని అంటుపెట్టుకుని ఉన్న వారికి ఇల్లందు అభ్యర్థిగా పోటి చేసేందుకు టికెట్ ఇవ్వాలని అ పార్టీ నియోజక వర్గ మహిళ సంఘం నాయకురాలు,ఎంపిటిసి గుండెబోయిన నాగమణి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఇల్లందు నియోజకవర్గంలో రెండు పర్యాయాలు 2014లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే గెలిచిన ఎమ్మెల్యే, 2018 లో మరలా కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యే సైతం పార్టీకి ద్రోహం చేసి పార్టీ ఫిరాయించి అభివద్ధి పేరుతో అధికార పార్టీలో చేరారని తెలిపారు.గెలిచిన తరువాత పార్టీ లు మారుతున్న వారిని ఓడించాలని పట్టుదలతో ఉన్న నియోజకవర్గ ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని పార్టీలు మారే వారికి టికెట్ ఇవ్వకుండా, కాంగ్రెస్ పార్టీ కి సేవ చేసే వారికి టికెట్ కేటాయించాలని అధిష్టానాన్ని కోరారు. తాను సైతం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేసే అవకాశం కల్పించాలని ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.గత ఐదు సంవత్సరాలుగా సీతంపేట ఎంపిటీసి గా అధికార బిఆర్ ఎస్ పైన అలుపెరుగని పోరాటం చేస్తున్న నా లాంటి యువ నాయకులకు అవకాశం కల్పిస్తే ఉత్సాహంతో ఇల్లందు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివద్ధి పథంలో మొదటి స్థానంలో నిలుపుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, పేద ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు.పదవులపై మోజుతో టికెట్ ఆశించే వారికి టికెట్ కేటాయిస్తే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఉందని అధిష్టానం గుర్తించాలని కోరారు.

బతుకమ్మ సెలవులు మంజూరు చేయాలి

- అంగన్‌వాడీ యూనియన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మక్క



నవతెలంగాణ- ములుగు

బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు బతుకమ్మ పండుగ సెలవులు ప్రకటించాలని అంగన్‌వాడీ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కురెద్దుల సమ్మక్క, జిల్లా కమిటీ సభ్యులు కోరారు. సోమవారం స్థానిక డీడబ్ల్యూఓ ఈపీ ప్రేమలతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మారాణి, సరిత, రుక్మిణి, జమున, రాణి, నిర్మల వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని మొట్లపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గన్నారపు దివ్య రాష్ట్రస్థాయి వాలీ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ గుండెల్లి రాజయ్య తెలిపారు. ఈ నెల 14న ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో హనుమ కొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి 67వ క్రీడా పోటీలు నిర్వహించారు. దివ్య అండర్- 17 వాలీబాల్ క్రీడలో భూపాలపల్లి జిల్లా తరఫున పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పీఈటీ రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా దివ్యను సర్పంచ్ నరహరి పద్మా వెంకట్ రెడ్డి, ఎస్ఎంసీ చైర్మెన్ ఆళ్ల గోపాల్ రెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి ఉపాధ్యాయులు రవీందర్ కలిసి సోమవారం అభినందించారు.

భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఖరారు...

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి
- బీఫామ్ అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్
- హర్ష వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఖరార్ అయింది. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డికి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఫామ్ అందించారు. దీంతో రమణారెడ్డి భూపాలపల్లి నుండి నాలుగోసారి బరిలో దిగనున్నారు. భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర వెంకట రమణారెడ్డి బీఫామ్ అందుకోవడంతో భూపాలపల్లి నియోజకవర్గ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబాన్ని నిత్యం భూపాలపల్లి నియోజకవర్గ ప్రజాసేవకే అంకితం చేసిన రమణారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు బహుమతిగా పంపిస్తామని పలువురు పార్టీ సీనియర్ నాయకులు దీమా వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే గండ్ర రాజకీయ రంగ ప్రవేశం..

గండ్ర వెంకటరమణారెడ్డి 1989లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. యూత్ కాంగ్రెస్‌లో చేరి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకమయ్యారు. 1992లో జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) కార్యవర్గ సభ్యులుగా, 1996లో జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1996లో జిల్లా కాంగ్రెస్ కమిటీ కోశాధికారిగా, 1997లో జిల్లా పెట్రోలియం డీలర్ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక, అదే ఏడాది రాష్ట్ర ఉపాధ్యక్షుడిగానియామకమయ్యారు. 2001 అక్టోబర్ నుంచి 2013 డిసెంబర్ వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా సేవలు అందించారు. 2007 నుంచి 2009 వరకు రెండేళ్ల పాటు ఎమ్మెల్సీగా సేవలందించారు. 2009 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి భూపాలపల్లి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. 2012లో ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో చీఫ్‌విప్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2014లో భూపాలపల్లి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి సిరికొండ మధుసూదనా చారి చేతిలో ఓటమి పాలయ్యారు. 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా భూపాలపల్లి నుంచి రెండో సారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్యేగా కొనసాగుతూ నాలుగోసారి బరిలో దిగుతున్నారు.

గండ్ర వెంకటరమణారెడ్డి బయోడేటా



పేరు: గండ్ర వెంకటరమణారెడ్డి (ఎమ్మెల్యే భూపాలపల్లి నియోజకవర్గం)
పుట్టిన తేదీ: 05-05-1966
విద్యార్హత: పాలిటెక్నిక్ డిప్లొమా (ఎల్సీఈ)
తల్లిదండ్రులు: గండ్ర సుశీల- మోహన్ రెడ్డి
సతీమణి: గండ్ర జ్యోతి, జెడ్పీ చైర్పర్సన్ (వరంగల్), భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు
సంతానం: కుమారుడు గౌతమ్ రెడ్డి, కుమార్తె, ప్రియాంక రెడ్డి
స్ఫూర్తిప్రధాత : తండ్రి కీర్తి శేషులు గండ్ర మోహన్ రెడ్డి
ఇష్టమైన క్రీడ : బ్యాడ్మింటన్, స్విమ్మింగ్
ఇష్టమైన వంటకం : శాఖాహారం, చిట్టిగారెలు, ఆకుకూరలు..



కిరణ్ కుటుంబానికి న్యాయం చేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యుత్ ప్రమాదంలో మరణించిన అన్‌మ్యాన్డ్ కార్మికుడు కిరణ్ కుటుంబానికి న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బందు సాయిలు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎన్పీడీసీఎల్ ఎస్ఈ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయ అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ... గణపురం మండలం వెళ్తుల్లపల్లి కొండాపూర్ గ్రామాల మధ్య 33 11 కేవీ వైర్లు తీయబడడంతో మరమ్మతులు చేస్తున్న కిరణ్ మృతి చెందినట్టు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన కిరణ్ మృతితో అతని కుటుంబం వీధిన పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కిరణ్ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ప్రమాదంలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోరి శ్రీనివాసరెడ్డి, మహేందర్, ఏ రమేష్, కోసర్ రమేష్, క్రాంతి, పోలెం రాజేందర్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు లాభాల వాటా చెల్లించాలి

- కేటీకే-5 గని ఆవరణలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి యాజమాన్యం గతంలో ప్రకటించినట్లు లాభాల వాటాను తక్షణ మే కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐఈయూ) ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-5 గనిలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు ఈ నెల 16 న చెల్లించవలసిన లాభాల వాటాను ఎన్నికల కోడ్ పేరుతో నిలిపివేయడానికి వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు రూ.29,000 కోట్లు ఇవ్వకపోవడంతో, సింగరేణి యాజమాన్యం కార్మికులకు చెల్లించాల్సిన వేతనాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి తలెత్తిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 16న కార్మికులకు లాభాల వాటా చెల్లింపు తేదీని ప్రకటిస్తూ సింగరేణి యాజమాన్యం ఈనెల 4న సర్క్యులర్ విడుదల చేసిందని అన్నారు. కానీ ఎలక్షన్ కోడ్ ఈనెల 9న విడుదలైందని, నేడు ఎలక్షన్ పేరు చెప్పి వాయిదా వేయడం సరికాదని ధ్వజమెత్తారు. లాభాల వాటా కంపెనీ నిధులనుండే ఇస్తున్నారని, ఈ డబ్బులకు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదని అన్నారు. కార్మికుల లాభాల వాటా డబ్బులు చెల్లించకుంటే భవిష్యత్తులో జరగబోయే ఆందోళనా కార్యక్రమాలకు యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి శ్రీనివాస్, టి రమేష్, ఐలయ్య, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధా న్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాల యంలోని మీటింగ్ చాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 36 దరఖా స్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధా న్యతతో వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

విధి నిర్వహణకు దోహద పడుతుంది



గ్రామీణ ఆర్థిక సామాజిక స్థితులపై అధ్యయనం చేయడం భవిష్యత్తులో మీ విధి నిర్వహణకు దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సెంట్రల్ సెక్రెటరియేట్‌లో కొత్తగా నియామకమై పనిచేస్తున్న 25 మంది అసిస్టెంట్ ఆఫీసర్లు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివద్ధి సంస్థలో రెండు వారాల శిక్షణలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మారుమూల గ్రామాలైన గంగారం, మేడిపల్లి,గొర్లవీడు,చెల్పూర్,కొడవటంచ,గ్రామాలను 25 మంది సభ్యులు ఐదు టీం లుగా ఏర్పడి 16 తేదీ నుండి 20 వ తేది వరకు అధ్యయనం చేయనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా వారు కలిశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వారికి దిశా నిర్దేశం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ట్రైనింగ్ మేనేజర్ కుమారస్వామి, జిల్లా పంచాయతీ అధికారిణి, ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి


- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ - ములుగు

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి ధరఖాస్తులను అదనపు కలెక్టర్లు డి వేణుగోపాల్, డీఎస్ వెంకన్న, ఆర్డీఓ కే సత్యపాల్ రెడ్డితో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఒకసారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారులు మరోసారి రాకుండా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 15 ఫిర్యాదులను స్వీకరించామని తెలిపారు. జెడ్పీ సీఈవో ప్రసూన రాణి, ఏటీడీవో దేశిరం, పశుసంవర్ధకశాఖ అధికారి విజయభాస్కర్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై అధికారి రాములు, సివిల్ సప్లై అధికారి అరవింద్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సర్దార్ సింగ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ములుగు సీఐ ఆఫీస్‌ను డీఎస్పీ తనిఖీ



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా సబ్ డివిజన్ డిఎస్పీ నలువాల రవీందర్ సోమవారం ములుగు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫీస్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశారు. డిఎస్పీని సిబ్బంది గౌరవ వందనంతో ఆహ్వానించారు. తనిఖీలో భాగంగా అన్ని రికార్డులను డీఎస్పీ పర్యవేక్షించారు. సీఐ విసిటర్స్ రికార్డు, క్రైమ్ డైజెస్ట్ రికార్డ్స్, జిల్లాలో ఆయుధ లైసెన్స్ కలిగి ఉన్న వారి జాబితా రిజిస్టర్డ్ కేసుల సంఖ్య వాటి స్థితిగతులు పరిశీలించారు. అనంతరం సీఐతో కలిసి ఆయన మాట్లాడుతూ.. కిందిస్థాయి ఉద్యోగుల పర్యవేక్షణ మెరుగ్గా ఉండాలని సూచిం చారు. రికార్డుల నిర్వహణ మెరుగుపరుచుకోవాలని, అండర్ ట్రయల్ కేసుల వివరాలు సరిగా నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రంజిత్ కుమార్, ఎస్ఐ అప్పాని వెంకటేశ్వర్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పెద్దవాగు బ్రిడ్జి సమీపంలో ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టు వద్ద వాహనాలను ఎస్సై శ్రీధర్ సోమవారం తన సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడద్దని, 50 వేల కంటే ఎక్కువ నగదు వెంట తీసుకెళ్లొద్దని, పట్టుబడితే సీజ్ చేస్తామన్నారు. వాహన దారులు విధిగా సంబంధిత పత్రాలను వెంట ఉంచుకోవాలని అన్నారు. అందరూ పోలీసులకు సహకరించాలన్నారు.

18న రామప్పకు రాహుల్ గాంధీ రాక : ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ నేత, ఎంపీ రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఈనెల 18న రామంజా పూర్‌లో జరిగే బహిరంగ సభకు హాజరుకానున్నారని, సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక హెలి క్యాప్టర్ ద్వారా రామప్ప ఆలయానికి చేరుకుం టారని, అనంతరం రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ములుగు ఎమ్మెల్యే సీతక్క తెలిపారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ములుగు డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు తో కలిసి సీతక్క పాల్గొని మాట్లాడారు. అక్కడి నుంచి బస్సు ద్వారా రామంజపూర్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు చేరుకుంటారని అన్నారు. అనంతరం బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ప్రసంగిస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇ స్తుందని అన్నారు. ఇందిరమ్మ లాంటి మహిళలను ప్రధానమంత్రి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని అన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఇచ్చే భరోసా సంక్షేమ పథకాలకు సంబంధించిన విషయాలను బహిరం గ సభలో వెల్లడించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను బీఆర్ఎస్ కాపీ కొట్టిందని వి మర్శించారు. ప్రజల మీద బీఆర్ఎస్ పార్టీకి ఏ మాత్రం ప్రేమ లేదని ప్రజలపై ప్రేమతో మేని ఫెస్టోను ప్రకటించలేదని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో పేదలకు ఇచ్చిన భూము లను బీఆర్ఎస్ ప్రభుత్వం లాగేసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులపై దుష్ప్రచారం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసామని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. బహిరంగ సభ అనంతరం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తారని అన్నారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన స్వాతంత్రం తెచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరిం చాలని, ములుగు గడ్డమీద అడుగుపెడుతున్న రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీలకు ప్రజలు బ్రహ్మరథం పట్టాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ దళితులకు మూడె కరాల భూమి ఆరోగ్య శ్రీ డబుల్ బెడ్ రూమ్ ఫీజు రీఎంబర్స్మెంట్ వంటి పథకాలను అందించలేక పోయిందని అన్నారు. వరంగల్, తుక్క గూడలో జరిగిన డిక్లరేషన్లలో ప్రకటించిన హామీలను అధికారంలో రాగానే వందరోజులలో అమలు చేస్తామని అన్నారు. రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్‌కు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రామిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోతు రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి, ములుగు మండల అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి, ఎండి అహ్మద్ పాషా, మట్టేవాడ తిరుపతి, రేవంత్ యాదవ్, యూత్ పట్టణ అధ్యక్షులు రేసుజు అభినయ్, తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా అతిపెద్ద నేరం

- డీడబ్ల్యూఓ ఈపి ప్రేమలత,

ప్రజ్వల సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య




నవతెలంగాణ- ములుగు

మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే అతిపెద్ద నేరమని డీడబ్ల్యూఓ ఈపీ ప్రేమలత, ప్రజ్వల సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ(హైదరాబాద్), మహిళా శిశు సంక్షేమ శాఖ (ములుగు) ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై సోమవారం ములుగు సంక్షేమ భవన్ హాల్‌లో అంగన్‌వాడీ టీచర్లకు రెండు రోజుల శిక్షణలో భాగంగా మొదటిరోజు సీడీపీఓ స్వాతితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు మానవ అక్రమ రవాణకు గురవుతున్నారని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను సమాజంలో అమలు చేయాలని అన్నారు. ప్రతి గ్రామం లో ఇలాంటి కార్యక్రమం చేయడానికి ప్రజలను అప్ర మత్తం చేయడానికి తమ సహకారం ఉంటుంద,ని అన్నారు. అంగన్వాడీ టీచర్ పరిధి అన్ని వర్గాల ప్రజల సామాజిక ఆర్థిక స్థితి గతులపై అవగాహనా పెంచుకొని అందరిని అప్రమత్తం చేయాలని అన్నారు.ఈ అక్రమ రవాణాకు, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా 27ఏండ్లుగా పద్మ శ్రీ డాక్టర్ సునీత కష్ణన్ ఆధ్వర్యంలో ఐసీడీఎస్, పోలీస్, జ్యూడిషల్‌శాఖ సమన్వయంతో ఇప్పటి వరకు 28000మంది అమ్మాయిలు, మహిళలను ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ద్వారా కాపాడి వారికీ పునరావాసం కల్పించినట్టు తెలిపారు. నేటి యువత ఇంటర్నెట్ మొబైల్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్‌కు గురవుతున్నారని, వారిని గమనిస్తూ అప్రమత్తం చేయాలని అన్నారు. ప్రస్తుతం వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్‌లకు అవగాహనా కల్పిస్తూ సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య వంతం చేస్తున్నామని అన్నారు. ఈ శిక్షణలో టీచర్లకు లఘు చిత్రల ద్వారా అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్స్ సరస్వతి, కావ్య, అరుణ, భాగ్యలక్ష్మి, కరీమున్నిసా, అంజమ్మ, సుజాత, మండలం పరిధి వివిధ సెక్టార్‌ల అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

- గెలిపించాలని బడె నాగజ్యోతి విన్నపం



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురం గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని పరిచయం చేస్తూ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి పరిచయ ప్రచార కార్యక్రమానికి హాజరైన నాగజ్యోతి మాట్లాడుతూ.. పోరాట నేపథ్యం గల పేద కుటుంబం నుండి వచ్చిన తనకు ప్రజల కష్టాలు తెలుసునని అన్నారు. ములుగు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి జరగాలంటే రానున్న ఎన్నికల్లో మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. ఇప్పటి వరకు దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలు కేసీఆర్ ప్రవేశ పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో పేద కుటుంబాలకు వరాల జల్లు కురిపించిందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌-ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ తుక్కని శ్రీనివాస్, రైతు బంధు జిల్లా సభ్యులు,క్లస్టర్ ఇంచార్జి పచ్చ శేషగిరిరావు, మండల ఇంచార్జ్ తుమ్మ మల్లారెడ్డి,జిల్లా రైతు సభ్యులు లలితమ్మ, మండల మహిళ అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, పీఏసీఎస్ డైరెక్టర్ సిద్దంశెట్టి లక్ష్మణ్ రావు, మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, మండల నాయకులు, చిట్టిమల్ల సమ్మయ్య, డిజె రాకేష్, నాగేందర్, వాస్ రాం నాయక్, చంద్రం, బాలకష్ట, పార్వతీ, అనురాధ, ఇదునూరి రవీందర్, సమ్మయ్య, సాంజీవులు, కోడం సత్యనారాయణ, నాగేశ్వరావు, రాము, మల్లేష్,వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పార్టీపై నమ్మకంతోనే చేరికలు : బీఆర్ఎస్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

బీఆర్ఎస్‌పై ఉన్న నమ్మకంతోనే ప్రజలు పార్టీలో చేరుతున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు అన్నారు. సోమవారం మండలంలోని రొయ్యూర్, శంకరాజుపల్లిలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ కమిటీ అధ్యక్షులు కురుమ శ్రీనివాస్, ఆత్మూరి రాంబాబు ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. మూడు మండలాల ఇన్చార్జి మెట్టు శ్రీనివాస్, లక్ష్మీనర్సింహారావు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, మాజీ మండల పార్టీ అధ్య క్షులు కూనూరు మహేష్‌గౌడ్, లక్ష్మినారాయణ, శేఖర్, సందీప్, రొయ్యూరు సర్పంచ్ సమత ఈశ్వర్, ఎంపీటీసీలు జాడి లక్ష్మినారాయణ, కోట నరసిం హులు, కొండ గొర్ల తిరుపతి, కూనూరు చిరంజీవి, ఉపసర్పంచ్ అల్లంల చంటి, దేవులపల్లి సమ్మయ్య, నూకల లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధుకర్


- సీఎం కేసీఆర్ చేతులమీదుగా బీ ఫామ్ అందజేత



నవతెలంగాణ-మల్హర్ రావు/మహాదేవపూర్/మహాముత్తారం

భూపాలపల్లి జిల్లా, పెద్దపల్లి జలాల్లో ఉన్న మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌ను ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే సోమవారం మదుకర్ సీఎం కేసీఆర్ చేతులమీదుగా హైదరాబాద్‌లో బీ ఫామ్ అందుకున్నారు. పుట్ట మధుకర్ 2009 నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ప్రత్యర్థులతో పోటీ పడ్డారు. 2009లో పిఆర్పీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. 2014లో బీఆర్ఎస్ తరుపున పోటీ చేసి ప్రస్తుత మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబును ఓడించారు. 2018లో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ తరుపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఓటమిని ఎలాగైనా అధిగమించి ఈ సారి విజయం సాధించాలని పట్టుబట్టి నాలుగోసారి బరిలో నిలుస్తున్నారు.


కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని టీపీసీసీ సభ్యులు భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి అభ్యర్థిగా తనను ప్రకటించిన నేపథ్యంలో గణపురం మండలం ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూసేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, జిల్లా నాయకులు దూడపాక శంకర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య, అశోక్ రెడ్డి వైస్ ఎంపీపీ అశోక్,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని వివిధ గ్రామాల నుండి బీఆర్ఎస్, బీజేపీ నుండి టీపీసీసీ సభ్యులు భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ సమక్షంలో సోమవారం చేరారు. బీఆర్ఎస్ నాయకులు లేదల్ల సమ్మయ్య, బూర రాజగోపాల్, బొడిగె శివ, రక్షిత్ మచ్చిక, పసునూటి వెంకటేష్, బోల శ్రీకాంత్, నూనెగంటి రజినీకాంత్, ఎండీ గౌస్, దండగుల రవీందర్, గంధం రవి, గంధం మల్లేష్, గడ్డం కృష్ణ, బోయ మహేష్, గడ్డం హనుమంతు, రోలపాటి కురుమయ్య, పల్లె పరమేశ్వర్, గాంధీనగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి కిరణ్, పొన్నాల అన్నారెడ్డి, మేకల ఐలయ్యయాదవ సంఘం ఉపాధ్యక్షులు. బాణాల శ్రీనివాస్ చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుడపాక శంకర్ , మండలాధ్యక్షుడు రేపాక రాజేందర్, వైస్ ఎంపీపీ అశోక్, ముత్యాల రాజయ్య గ్రామశాఖ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, యూత్ ప్రెసిడెంట్ అప్పాల శ్రీనివాస్ యాదవ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు బాల గుడ్‌మార్నింగ్ మల్లేష్, ఉపాధ్యక్షుడు గంధం సుధాకర్, సీనియర్ నాయకులు దూడపాక దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

హేమాచలంలో తహసీల్దార్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మంగపేట



రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధికెక్కిన మండలంలోని శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సోమవారం స్థానిక తహసీల్దార్ బైరి వీరస్వామి ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సమేతంగా ఆలయానికి వెళ్లిన తహశీల్దార్ వీరస్వామికి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. వారి పేరు మీదుగా గర్భాలయంలో అర్చనలు చేసి ఆశీర్వదించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, శేషా వస్త్రాలు తహశీల్ధార్ వీరస్వామికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్ గుండెబోయిన నంద కిషోర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యుత్తమ ప్రతిభ కనబరచిన మహేష్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



ఈ నెల 13,14,15 న వనపర్తి జిల్లాలో జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో జరిగిన 67వ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలలో మండలంలోని ఇస్సిపేట జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎస్ మహేష్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల పి ఈ టి సురేష్ తెలిపారు. భూపాలపల్లి జిల్లా నుండి మహేష్ పాల్గొని మూడో స్థానం రావడానికి ముఖ్య పాత్ర పోషించాడని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మహేష్, పిఈటి సురేష్‌ను అభినందించారు.

వస్తోంది ద(సారా)?

పల్లెల్లో జోరుగా గుడుంబా తయారీ
మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో తాగునీరు, పాల ప్యాకేట్స్ దొరకని పల్లెలు ఉన్నాయంటే నమ్మండి,కానీ నాటు సారాయి దొరకని పల్లెలు లేవంటే అచ్చర్యానికి గురి కావాల్సిందే. మండలంలో పెద్దతూండ్ల, దుబ్బపేట, అడ్వాలపల్లి, శాత్రజ్ పల్లి,పాత రుద్రారం, చీపురుపల్లి, పివినగర్, తాడిచెర్ల, రావులపల్లి, నాచారం, ఆన్‌సాన్‌పల్లి, ఎడ్లపల్లి గ్రామాల్లోని వాగులు, వంకలు, గుట్టలు, అటవీ ప్రాంతాలు,పొలాలు, చేలల్లో గుడుంబా నిర్వాహకులు గుట్టుచప్పుడు కాకుండా రాత్రివేళల్లో గుడుంబా తయారీ చేసుకొని విచ్చలవిడిగా పల్లెలకు తరలిస్తు సొమ్ముచేసుకుంటున్నారు. తెల్లవారు జామున పాలు ప్యాకేట్స్ విక్రయించే చిరు వ్యాపారులు కాస్త ఆలస్యంగా రావచ్చు, కానీ నాటుసారాయి విక్రయించే అక్రమ వ్యాపారులు మాత్రం వేకువజామునే గుడుంబా ప్యాకేట్స్ ద్విచక్రవాహనాలపై ఇంటింటా చేరవేయడం పరిపాటిగా మారింది.

తూతుమంత్రంగా దాడులు...

గుడుంబా తయారిని అరికట్టడానికి సంబంధించిన ఎక్సైజ్ శాఖ తూతుమంత్రంగా దాడులు చేయడంతో గుడుంబాను అరికట్టలేక పోతున్నారు.అధికారులు దాడులు చేసేముందు విక్రయదారులు సమాచారం ఇవ్వడంతో వారు జాగ్రత్తలు తీసుకొంటున్నట్లుగా, విక్రయదారులే



బహిరంగంగా చేర్వడం గమార్హం.నిర్వాహకులు అబ్కారీ అధికారులకు నెలనెల మామూళ్లు సమర్పించడంతో మండలంలో గుడుంబా విచ్చలవిడిగా నడుస్తోందనే అపవాదు ఉంది. మరో వారం రోజుల్లో దసరా పండుగ ఉన్న నేపథ్యంలో నాటుసారను భారీగా పట్టణాలకు తరలించడానికి గుడుంబా తయారీ దారులు ఇప్పటికే అడ్వాన్స్ గా వేలాది లీటర్లలో నల్లబెల్లం,పటిక పానకం పులియ వేశారు.పల్లెల్లో సాధారణ రోజుల కంటే గిరాకీ ఎక్కువగా ఉండటంతో ముందస్తుగా జోరుగా గుడుంబా తయారు చేస్తున్నారు.బెల్లం దొరకని ప్రాంతాల్లో చక్కరతో తయారు చేస్తున్నారు.



నల్లబెల్లం, పటిక దిగుమతి..

గుడుంబా తయారీకి వినియోగించే నల్లబెల్లం, పటికను కామారెడ్డి, ఛత్తీస్ గడ్ ప్రాంతాల నుంచి భారీగా దిగుమతి చేసుకొని పెద్దతూండ్ల, తాడిచెర్ల, కొయ్యూర్, రుద్రారం గ్రామాల్లో కొందరు కిరాణ వ్యాపారులు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. బెల్లం దొరకని ప్రాంతాల్లో చక్కెరతో తయారు చేస్తున్నారు.దసరా నేపథ్యంలో భారీగా బెల్లం, పటిక దుకాణాల్లో రహస్యంగా ఉంచినట్లుగా తెలుస్తోంది.

ప్రవళికది ఆత్మహత్య కాదు..
ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

నర్సంపేట ప్రాంతానికి చెందిన గ్రూప్-2 అభ్యర్థి ప్రవళికది ఆత్మహత్య కాదని, ముమ్మాటికి అది ప్రభుత్వ హత్యేనని కాంగ్రెస్ ఎస్సి సెల్ భూపాలపల్లి జిల్లా ధ్యక్షుడు దండు రమేష్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల నుండి యువత కలలు, ఆశయాలను అటు బీజెపి, ఇటు బీఆర్ఎస్ ఆగం చేసిందని మండిపడ్డారు. ఉద్యోగాల నోటిఫికేషన్లు లేక తెలంగాణ యువత విలవిలలాడుతోందన్నారు. ప్రవళిక ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, సింగిల్ విండో డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు,సంగ్గెం రమేష్,ఉప సర్పంచ్ చెంద్రయ్య, కేశారపు చెంద్రయ్య, బూడిద రాజ సమ్మయ్య పాల్గొన్నారు.

భూపాలపల్లి గడ్డపై కాషాయ జెండా ఎగరవేయాలి

ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్సీ మాధవ్

నవతెలంగాణ-రేగొండ



భూపాలపల్లి గడ్డపై కాషాయ జెండా ఎగరవేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యావంతుల మాజీ ఎమ్మెల్సీ మాధవ్ అన్నారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలో భూపాలపల్లి నియోజకవర్గ బూత్‌స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు యుగేందర్ అధ్యక్షతన నిర్వహించగా మాధవ్ హాజరై మాట్లాడారు. బూత్‌స్థాయిలో కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. అమలు చేయని మేనిఫెస్టోలతో తెలంగాణ ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. పార్టీలను మారే ఊసరవెల్లి నాయకులను ప్రజలే తరిమికొట్టాలని అన్నారు. మొదటినుండి పార్టీని పట్టుకొని ప్రజల కోసం నిత్యం పోరాడే బీజేపీ అభ్యర్థి కీర్తి రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలవి మోసపూరిత వాగ్దానాలని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి, రాష్ట్ర నాయకులు, రాజమౌళి, వెన్నంపల్లి పాపయ్య, రఘునాథ రెడ్డి, రామచంద్ర రెడ్డి, నిశిధర్ రెడ్డి, ప్రసాద్ రావు, అశోక్ రెడ్డి, అధ్యక్షురాలు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సత్యవతి, మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

లాభాల వాటా యధా విధంగా చెల్లించాలి

టీబీజీకెఎస్ నాయకులు బడితల సమ్మయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా గతంలో 16వ తారీఖున లాభాల వాటా ఇస్తామని యాజమాన్యం ప్రకటించినట్లు కార్మికులకు డబ్బు చెల్లింపులు జరపాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో సోమవారం ఇన్చార్జి జీఎం బడితల వెంకటయ్య కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సమయం మాట్లాడుతూ దసరా పండుగ దష్ట్యా కార్మికులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న వేళ ఎన్నికల కోడ్ పేరుతో నిలిపివేయడం తగదని, ప్రతి ఏడాది ఆనవాయితీగా లాభాల వాటా చెల్లింపులు జరుగుతున్న ప్రక్రియే కానీ కొత్తదేమీ కాదని, ఎన్నికల కోడ్ ప్రకటించక ముందే సింగరేణి యాజమాన్యం ఈనెల 16వ తారీఖున లాభాల వాటా చెల్లింపులు జరుగుతాయని నాలుగవ తేదీన సర్క్యులర్ జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వెంటనే యాజమాన్యం చొరవ తీసుకొని కార్మికుల లాభాల వాటా వారి ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.



కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ -మహాముత్తారం

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ లపై మండల కాంగ్రెస్ నాయకులు సింగారం గ్రామంలో ప్రతి ఇంటింటా విస్తత ప్రచారం నిర్వహించారు. సోమవారం ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రివర్యులు మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహా ముత్తారం మండలం సింగారం గ్రామంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పక్కన సడవలి, మండల ఉపాధ్యక్షులు రాజు నాయక్, యూత్ అధ్యక్షులు జాటోత్ వంశీ నాయక్, పాపయ్య, రూబీస్ నాయక్, పర్తి నాయక్, కాంగ్రెస్ పార్టీ మహ ముత్తారం సోషల్ మీడియా ఇంచార్జ్ పుట్టల వెంకటేష్, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మంథని బరిలో ఆరోసారి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



భూపాలపల్లి జిల్లా, పేద్దపల్లి జిల్లాల పరిధిలో ఉన్న మంథని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబును అధిష్టానం ఖరారు చేసింది. మంథని నుంచి ఆయన బరిలో దిగడం ఆరోసారి.శ్రీదర్ బాబు భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో 1969 మే ల్5న జన్మించిన ఆయన ఎంఏ (పొలిటికల్ సైన్స్) ఎల్ఎల్ బి చేశారు. ప్రస్తుతం మంథనిలో నివసిస్తున్నారు.తన తండ్రి అయిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నేత దుద్దిళ్ల శ్రీపాద రావును 1999లో నక్సల్స్ కాల్చి చంపడంతో తొలిసారిగా శ్రీదర్ బాబు అదే పార్టీ నుంచి ఎన్నికల బరిలోకి దిగారు. 1999, 2004, 2009లో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఉన్నత విద్య,పౌర సరఫరాల శాఖ,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి, ప్యానెల్ స్పీకర్, టిటిడి సభ్యునిగా కొనసాగారు. 2014 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదుపై ఓటమి పాలయ్యారు.2018 ఎన్నికల్లో అదే పుట్ట మదుపై పోటీ చేసి 16,230 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిసిన శ్రీదర్ బాబు రెండుసార్లు ప్రతిపక్షంలో, రెండుసార్లు అధికార పక్షంలో ఉన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు, ఏఐసిసి కార్యదర్శిగా కొనసాగిన ఆయన ప్రస్తుతం కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.శ్రీదర్ బాబు సతీమణి శైలజా రామయ్యర్ సీనియర్ ఐఏఎస్ అధికారిగా ఉన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ- డెస్క్



ప్రతి కార్యకర్త ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, ఏఐసీసీ కార్యదర్శి, మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్స్‌లో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలకు ప్రతినెల 25 వందల రూపాయలతో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణానికి ఉద్దేశించిన మహాలక్ష్మి పథకం మహిళల ఆదరణ పొందిందని అన్నారు. రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, చేయూత తదితర పథకాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం వీస్తుందని, ప్రజల హర్షధ్వనుల మధ్య శ్రీధర్ బాబు తన ప్రసంగంలో వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేయలేదని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు కల్లబొల్లి మాటలతో మభ్యపెడుతున్నారని విరుచుకుపడ్డారు. రాష్ట్ర సంపాదన పక్కదారి పట్టించి, ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని ఘాటుగా విమర్శించారు. మంథని నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను ఏడాదిలోగా పూర్తి చేస్తామని ప్రకటించారు. కొంతమంది చదువురాని మూర్ఖులు ఇష్టానుసారంగా సోషల్ మీడియాలలో ప్రచారాన్ని చేపట్టి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని, వారు తమ పద్ధతులను మార్చుకోకపోతే ప్రజలే వారికి ఓటు ద్వారా గుణపాఠం చెబుతారని అన్నారు. రానున్న రోజుల్లో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తామని, బి ఫార్మసీ కాలేజీ వాటితో పాటు నర్సింగ్ కాలేజీ, నైపుణ్య శిక్షణ అభివద్ధి సంస్థను సైతం ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి పెద్ద పీట వేస్తామని ప్రకటించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు గౌడ్, కాటారం, మహాదేవపూర్ మండల పరిషత్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య, బస్సోడ రానిబాయి, మహాముత్తారం జడ్పిటిసి లింగమల్ల శారద, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వొన్న వంశవర్ధన్ రావు, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, కుంభం సప్న, ఎంపీటీసీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీమల సందీప్, రాష్ట్ర పీసీ సెల్ మహిళా కార్యదర్శి అంగోతు సుగుణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చుంచుపల్లి పీహెచ్‌సీ పరిధిలో ఫీవర్ సర్వే

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని రమణక్కపేట గ్రామంలో సోమవారం ఫీవర్ సర్వేతో పాటు రెండు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చుంచుపల్లి ఆరోగ్యకేంద్రం వైద్యురాలు డాక్టర్ యమున తెలిపారు. జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు చేపట్టిన ఫీవర్ సర్వేలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి జ్వరంతో బాధ పడుతున్న వారి రక్త నమూనాలను సేకరించి రక్త పరీక్షలు చేసినట్లు వెల్లడించారు. వైద్య శిబిరాల్లో జ్వర పీడితులను పరీక్షించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఫీవర్ సర్వేను, వైద్య శిబిరాలను తనిఖీ చేసి సర్వే పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు, ఎంసిహెచ్ టీం సభ్యులు నరహరి,ఆర్బిఎస్కె టీం సభ్యులు శైలజ, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

పాల్గొన్న మాజీ మార్కెట్ చైర్మన్ ప్రహల్లాద్

నవతెలంగాణ - ములుగు



శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని రామాలయ ప్రాంగణంలో రెండవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు, ములుగు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ పాల్గొన్నారు. ఆయనవెంట కమిటీ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, అజ్మీర కష్ణవేణి నాయక్, సిరికొండ బలరాం, చందజ్యోతి అజ్మీర్ స్వరూప,గట్ల శ్రీనివాస్ దొంతి రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చింతలపూడి చిన్న కొండారెడ్డి, దొంతి రెడ్డి రవి రెడ్డి, కెశెట్టి కుటుంబరావు, గట్టు మహేందర్, హేమాద్రి, కొత్త సురేందర్, నగర రమేష్, తదితరులు ఉన్నారు.



సింగరేణి ఎన్నికల్లో
ఐఎన్టీయూసీ గెలుపు ఖాయం : జోగ బుచ్చయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

రానున్న సింగరేణి ఎన్నికలలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐ ఎన్‌టియుసి) విజయం ఖాయమని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య ధీమా వ్యక్తం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐఎన్టియుసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు ఐఎన్‌టీయూసీ లో చేరిన సుమారు 200 మంది కార్మికులకు కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుచ్చయ్య మాట్లాడుతూ కార్మికుల పక్షాన పోరాడే కార్మిక ఐఎన్‌టియు సి మాత్రమే అని గ్రహించి టీబీజీకేఎస్, ఏఐటీయుసీల నుండి కార్మికులు ఐఎన్టియుసిలో చేరడం జరిగిందన్నారు. టిబిజి కేఎస్, ఏఐటీయూసీలు దొందూ దొందేనని కార్మికులకు చేసింది శూన్యం అన్నారు. సింగరేణిలో టీబీజీకేఎస్ ఏ ఒక్కచోట గెలిచే పరిస్థితి లేదని దాని ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై పడుతుందని ముందే గ్రహించి సింగరేణి ఎన్నికలు వాయిదా పడే విధంగా కుయుక్తులు పన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికి కూడా సింగరేణి వ్యాప్తంగా ఏ ఒక్కచోట కూడా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలవబోరని జోస్యం చెప్పారు.నిరుద్యోగులకు నోటిఫికేషన్ల పేరుతో ఆశ కల్పించి అడ్డంకులు కల్పిస్తూ పేపర్లు లీక్ చేయడం, కోర్టులకు వెళ్లడం లాంటి చర్యలతో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని దుయ్యబట్టారు. ప్రవల్లిక అనే నిరుద్యోగ యువతీ చావును వక్రీకరించి రాజకీయాలకు వాడుకున్న దుర్మార్గ చరిత్ర కెసిఆర్ దని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటియుసి నుండి బొర్ర రాంబాబు ,ఊకె నాగరాజు ,వట్టం సురేష్, రంజిత్, కిషోర్ ,వీర కుమార్, సీనియర్ నాయకులు కే .నవీన్ కుమార్, రాయగట్టు ప్రకాష్, వెంకటేష్ , టీబీజీకేఎస్ నుండి పెద్ద మొత్తంలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, ఐఎన్‌టియూసీ చీఫ్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి , జనరల్ సెక్రెటరీ లక్ష్మీపతి గౌడ్, భూపాల పల్లి సెంట్రల్ కమిటీ నాయకులు పసునూటి రాజేందర్, రాజేష్ ఠాగూర్, ఊకే నాగరాజు, బ్రాంచ్ కమిటీ నాయకులు వేణుగోపాల్ యాదవ్, సంది జనార్దన్, బి రాములు, పిట్ కమిటీ కార్యదర్శులు బండి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు.....



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినిలు,అధ్యాపకురాల్లు రంగు రంగుల పూలతో బతకమ్మలను పేర్చి బతుకమ్మ ఆట పాటలతో అలరించారు. ప్రిన్సిపాల్ నాలి నర్సయ్య మాట్లాడుతూ పువ్వులను పూజించే గొప్ప సంప్రదాయం బతుకమ్మ పండుగకు దక్కే గౌరవంఅన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చంద్రపల్కల ప్రసాద్ అధ్యాపకులు సమ్మయ్య,సదాశివ్, సంధ్య, శ్వేత, రమ , లైబ్రేరియన్ విజయ రామారావు,నాగలక్ష్మిశైలజ పోచయ్య, పిన్నయ్య నాన్ టీచంగ్ స్టాఫ్ లక్ష్మణ్, రాజయ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గన్నారు.



ప్రజా మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రజా మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ కోరారు. సోమవారం కృష్ణారావు పేట ఎనకపెల్లి గ్రామాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని వివరించారు. రాబోయే కాలంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు తధ్యమని అన్నారు. మన మంథని నియో జకవర్గంలో పుట్ట మధను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎలక్షన్ సమయం వస్తేనే మన గ్రామాల్లోకి వచ్చే దుద్దిల్ల కుటుంబాన్ని ఎక్కడికక్కడ ప్రజాక్షేత్రంలో నిలదీయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టయ్య నాయకులు మురుకుట్ల రాజు, వేల్పుల రంజిత్ టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ప్రచార కార్యదర్శి తుంగ నిరంజన్ మరియు గ్రామ యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీటీసీ, టీడీపీ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్

నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల జిల్లా నాయకులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలి


తహసిల్దార్ సతీష్ కుమార్

నవతెలంగాణ-గణపురం

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉన్నందున వివిధ రాజకీయ పార్టీ నాయకులు తమకు సహకరించాలని తహసిల్దార్ సతీష్ కుమార్ ఎస్సై మచ్చ సాంబమూర్తి ఎంపీడీవో అరుంధతి పేర్కొన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ ఉన్నందున ఏ రాజకీయ పార్టీ నాయకులైన కోడ్ ను ఉల్లంఘించవద్దన్నారు గ్రామాల్లో వాల్ పోస్టర్ డోర్ పోస్టర్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దన్నారు. రాజకీయ పార్టీ నాయకులు పంతాలకు వెళ్లి తగాదాలు తెచ్చుకోవద్దన్నారు ప్రతి ఒక్కరూ సమన్వయం పాటించి స్నేహ భావంగా ఉండాలన్నారు

కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ -మహాముత్తారం



మహాముత్తారం మండలం బీఆర్ఎంకి చెందిన సీనియర్ నాయకులు పాలకుర్తి తిరుపతి, మాజీ వార్డు మెంబర్, వేముల రఘుగౌడ్ మహ ముత్తారం, ఉపసర్పంచ్ వేముల మధుకర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి మాజీ మంత్రి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాఉరు. ఈ కార్యక్రమంలో అతుకూరి భాస్కర్ నాయకులు పాల్గొన్నారు.

డెస్క్ : కాటారం మండలం విలాసాగర్, మద్దులపల్లి, జాదురావుపేట, చిద్నేపల్లి, దంతలపల్లి గ్రామాలకు చెందిన 200 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పిఏసిఎస్ డైరెక్టర్ చీమల సత్యం, మద్దులపల్లి గ్రామ ఇన్చార్జి సర్పంచ్ రమేష్, ఆత్మకూరి కుమార్ యాదవ్, తోట రాజబాపు కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి దుద్దిల్ల శ్రీధర్ బాబు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తెప్పల దేవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, విలాసాగర్ మాజీ సర్పంచ్ సబిత సాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి అంతగా లేని వలసలు

నవ తెలంగాణ - జనగామ కలెక్టరేట్

అధికార పార్టీ బిఆర్ఎస్ ఆశించనట్లుగా కాంగ్రెస్ పార్టీ నుండి వలసలు లేకపోవడం ఆ పార్టీ నేతలను ఉసూరమనిపించింది. ఊహించినట్లుగా కాకున్నా కనీసం పదుల సంఖ్యలో అయినా కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరూ రాకపోవడం గమనార్హం. 45 ఏళ్ళుగా కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదిగిన మాజీ టిపిసిసి అధ్యక్షులు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సోమవారం జనగామలో నిర్వహించిన ముఖ్యమంత్రి కేసిఆర్ పాల్గొన్న ఎన్నికల సభలో బిఆర్ఎస్‌లో చేరారు. ఆయన వెంట భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేరుతారని అధికార బిఆర్ఎస్ అధిష్టానంతో పాటు స్థానిక నాయకత్వం కూడా అంచనా వేసుకుంది. పొన్నాల చేరికతో బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి భారీ మెజార్టీ ఒనగూరుతుందని ప్రచారం చేశారు. కాని పొన్నాల వెంట పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, చేర్యాల ప్రాంతానికి చెందిన ఇరువురు అనుచరులు మాత్రమే ముఖ్యమంత్రి కేసిఆర్ సమక్షంలో అధికార పార్టీలో చేరారు. నియోజకవర్గంలోని 8 మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నుండి ఏ మాత్రం స్పందన రాలేదు. బిజెపి నుండి కూడా మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్, ప్రస్తుత కౌన్సిలర్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, మరో కౌన్సిలర్ బోట్ల పెద్ద శ్రీనివాస్‌లకు సి.ఎం.కేసిఆర్ బిఆర్ఎస్ కండువాలను కప్పారు. పొన్నాల లక్ష్మయ్య, ప్రేమలతారెడ్డి 1999 శాసన సభ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా జనగామ నియోజకవర్గం నుండి పోటీ పడిన విషయం తెలిసిందే. పొన్నాల కాంగ్రెస్ నుండి పోటీచేసి గెలుపొందగా, ప్రేమలతారెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా ఉంటూ ఆ పార్టీ నుండ పోటీ పడి ఓటమి చెందారు. ఇంత కాలం వర్గపోరులో సతమతమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ మారేందుకు విముఖత చూపించినట్లు తెలుస్తుంది.

కొమ్మూరి ఏకతాటిపైకి వచ్చినట్లేనా..

ఇంతకాలం రెండు, మూడు వర్గాలుగా వీడిపోయి కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ముందుకు సాగిన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎన్నికల సమయంలో ఏకతాటి పైకి వచినట్లేననే చర్చ జరుగుతోంది. జంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి తరలి వెళ్ళగా, తాజాగా పొన్నాల లక్ష్మయ్య బిఆర్ఎస్‌లోకి వలస వెళ్ళిపోవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏకనాయకత్వం కిందకు వచ్చినట్లేనని చెబుతున్నారు. మాజీ మంత్రి పొన్నాల వెంట ఎవ్వరిని వెళ్ళకుండా చేయడంలో ప్రస్తుత నాయకత్వం విజయం సాధించినట్లేనని విశ్లేషిస్తున్నారు. జనగామ నియోజకవర్గంలోని జనగామ పట్టణం, మండలం మినహా ఇస్తే మిగతా 7 మండలాలల్లో పాత చేర్యాల నియోజకవర్గం విస్తరించింది.

కాంగ్రెస్ పార్టీ మదన పూర్తి ఎర్రబెల్లి గూడెం గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మదనతూర్థి ఎర్రబెల్లి గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులని నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు తెలిపారు మండల కేంద్రంలో వారికి నియామక పత్రాలను అందించి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి స్వాగతించే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదన తూర్తి గ్రామానికి చెందిన కొప్పు జనార్ధన్ ను ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన పల్లె యాకయ్య ను గ్రామ శాఖ అధ్యక్షునిగా నియమించినట్లు తెలిపారు. తెలంగాణలో సామాన్య ప్రజలకు అధికార బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో తో ఒరిగేది ఏమీలేదని అన్నారు. మండల కేంద్రంలో మండలంలోని ఎర్రబెల్లగూడెం కు చెందిన కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వెంకటేశ్వర్లు పార్టీ కండవా కప్పారు.. ప్రతి ఒక్కరూ పార్టీ అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఎన్నికల సమరంలో సైనికుల వలె పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, పట్టణ అధ్యక్షులు రత్నపురపు యాకయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు మౌలానా శీలం మధుగౌడ్,కిషన్ రావు,కొప్పు జగ్జీవన్, కిషన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మురళి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

:కేసముద్రం విలేజ్ లో ఇటీవల అకాల మరణం చెందిన గడ్డం మురళి కుటుంబానికి కేసముద్రం గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున ఆర్థిక సహాయము ,50 కేజీ ల బియ్యం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు సంకేపల్లి నారాయణరెడ్డి ,పోలేపల్లి సంజీవరెడ్డి ,ఉపాధ్యక్షులు కత్తెర శాల శ్రీనివాస్, కోశాధికారి కొంతం కోటేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి ,బూత్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు బైరు వెంకన్న ,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, మండల పార్టీ ప్రచార కార్యదర్శి కాటం రామ్ రెడ్డి, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మసాడి శ్రీనివాస్ ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు తోట వెంకన్న ,వార్డ్ మెంబర్ వేముల వెంకట్ రెడ్డి, చిలుముల ఉపేంద్ర చారి, ఎలాగలబోయిన అనీల్ కుమార్, జల్లే అనిల్ కుమార్ లక్ష్మణ్ కొమురయ్య, వెంకటయ్య మొదలైన వారు పాల్గొన్నారు.


రామన్నగూడెంలో దూకుడు పెంచిన కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ-నర్సింహులపేట

నర్సింహులపేట మండలం లోని రామన్నగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం రామన్నగూడెం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ కార్డులను ప్రజలకు వివరించారు. ఽఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, బీసీ సెల్ అధ్యక్షుడు గుండగాని వెంకన్న, మేక వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఉక్కు కవచం- ఎస్సారెస్పీ కాలువ నీరు

నవతెలంగాణ-ఇనుగుర్తి



నియోజకవర్గంలోని చివరి భూములకు ఎస్సారెస్పీ కాలువ నీళ్ల రావడంతో రైతాంగం హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఇనుగుర్తి మండలం లోని 10 ఆర్1 బ్రాంచ్ 3ఎల్ డిబిఎం 48 ఎస్సారెస్పీ కాల్వకు నీటిపారుదల ఏసి రూప్ కుమార్ పర్యాటించగా అక్కడి రైతులు వారికి హర్షం వ్యక్తం చేశారు. ఇనుగుర్తి గ్రామ రైతు గాడుదుల రాజన్న మాట్లాడుతూ నియోజకవర్గంలో వర్షాలు ఆలస్యంగా పడడంతో వరి సాగును ఆలస్యంగా వేయడంతో అవి చివరి దశలో ఎండలకు ఎండుతున్న విషయాన్ని గమనించిన అధికారులు నిరంతర నీటి సరఫరాకు నీటిని విడుదల చేయడంతో మునుపెన్నడులేని విధంగా కాలువ నీళ్ల వల్ల పంటలు ఎండిపోకుండా కషి చేసినందుకు స్థానిక రైతులు సొప్పరి వెంకన్న ,సొప్పరి సురేష్, లింగన్న ధన్యవాదాలు తెలియజేశారు.

వైఎస్ఆర్ టీపీ జెండా ఎగరవేస్తాం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

నియోజకవర్గంలో వైఎస్ఆర్ టీపీ జెండా ఎగరవే స్తామని వైఎస్ఆర్ టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సంగాల ఇర్మియా ధీమా వ్యక్తంచేశారు. సోమవారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా వైఎస్ఆర్ టీపీ అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి కేంద్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. వైఎస్ షర్మిల నాయకత్వంలో నియోజక వర్గంలో వైఎస్ఆర్ టీపీ పార్టీని గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గౌరబోయిన సమ్మయ్య, యూత్ అధ్యక్షుడు ఉరడి శ్రీనివాస్, మండల అధ్యక్షులు టేకుమట్ల విష్ణు, దార మోహన్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌టిపికి విజయ్ నాయక్ దరఖాస్తు



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం వైయస్సార్ టీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మండలంలోని ఉమ్మడి మల్లంపల్లి గ్రామపంచాయతీ ప్రస్తుత గ్రామపంచాయతీ హటియ నాయక్ పంచాయతీ శివారు లచ్చు నాయక్ తండాకు చెందిన, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు లకావత్ విజయ్ నాయక్ సోమవారం హైదరాబాదులో గల ఆ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నాడు. ఈ సందర్భంగా విజయ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా జరిగిన ఉద్యమంలో కీలకంగా పనిచేశానని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో గిరిజనుల పక్షాన పోటీ చేసేందుకు వైయస్సార్ టిపి అవకాశం ఇస్తుందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం అభివద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసం ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని విజయ్ నాయక్ కోరారు. వైయస్సార్ టిపి అధినేత్రి షర్మిల పాలకుర్తి నియోజకవర్గం పై ప్రత్యేక దష్టి పెట్టిందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ప్రజలు వైయస్సార్ టిపికి మద్దతు తెలిపారని కోరారు.

మండల కేంద్రంలో కుక్కల బెడద..

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కుక్కల బెడద వల్ల జనాలు ఇసుకెత్తి పోతున్నారు. తాజాగా ఆదివారం మండల కేంద్రంలో 8వ తరగతి చదువుతున్న బాలికను కుక్కకాటుకు గురైంది. వద్ధులు, మహిళలు, చిన్న పిల్లలను సైతం బజార్లలో వెంబడించి మరీ కుక్కలు దాడి చేస్తున్నాయి. పలుమార్లు ప్రజలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు అని ఆరోపిస్తున్నారు. స్థానిక పంచాయతీ అధికారులకు కూడా విన్నవించిన పట్టించుకోకపోవడం విడ్డూరమని అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు కుక్కల, కోతుల బెడద నుండి కాపాడాలని కోరుకుంటున్నారు.



క్రమశిక్షణకు మారుపేరు గురుకులాలు...జాయింట్ సెక్రెటరీ సక్రు నాయక్

నవతెలంగాణ- మరిపెడ



తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కాలేజీలు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచాయని తెలంగాణ రాష్ట్ర గురుకులాల అఖండమిక జాయింట్ సెక్రెటరీ సక్రు నాయక్ అన్నారు. సోమవారం మరిపెడ పట్టణ శివారులో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని జోనల్ స్థాయి క్రీడాలు ముగింపు సందర్భంగా సెమీ ఫైనల్ లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సక్రు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో జరుగుతున్న క్రీడలు దసరా పండుగ కంటే ముందే జరగడం పండగ వాతావరణం నెలకొంది అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆట పాటలు ఇతర సంస్కతిక విభాగంలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. వారందరినీ నిష్ణార్థులుగా కావడానికి గురుకుల పాఠశాలలు కేంద్రాలుగా పనిచేస్తున్న అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ వెనుకబడిన తరగతుల పేద విద్యార్థులను తీర్చిదిద్దడమే గురుకుల పాఠశాల లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28 స్పోర్ట్ అకాడమీ కేంద్రాలుగా ఏర్పాటు చేసి వారందరికీ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని అన్నారు. ఈ ఆటల్లో రాటుదేలిన విద్యార్థులు జీవితంలో వాళ్ళ భవిష్యత్తుని బంగారు బాటగా ఎంచుకుంటారని వారిని కొనియాడారు. అంతేగాక క్రీడల్లో జరిగే కొన్ని లోపాలను సవరించుకొని ముందుకు సాగాలని అధ్యాపక బందానికి సక్రు నాయక్ సూచించారు. ముగింపు సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ శ్రీనివాసరావును పలువురు అభినందించారు. జోనల్ స్థాయి క్రీడలను అద్భుతంగా నిర్వహించినందుకు అధ్యాపక బందం ప్రిన్సిపాల్ ను అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు ఉన్నారు.

వ్యవసాయ మార్కెట్‌లో పత్తి ధర రూ.6663

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో నూతనంగా వచ్చిన పత్తిని కేసముద్రం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి (సాయి శ్రీనివాస ట్రేడింగ్ కంపెనీ యజమాన్యం) కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో విక్రయానికి వచ్చిన కొత్తపత్తిని శ్రీ సాయి శ్రీనివాస ట్రేడింగ్ కంపెనీ యజమాన్యం తోకల శ్రీనివాస్ రెడ్డి , వెలిశాల సవీన్‌లు ముహూర్తం చేయడం జరిగింది. కాట్రపల్లి రైతు యాకాంబరం పత్తిని రూ. 6663/- ధర వేసి ముహూర్తం చేయడం జరిగింది. ఆ రైతును సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో గుమస్తా సోదరులు కొండ సురేష్, ఆరేపల్లి మధు, మాలి సుధాకర్ , దాడువయి సోదరులు హమాలీలు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా అనిల్

నవతెలంగాణ-నరసింహులపేట

పివైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కామ్రేడ్ ఇరుగు అనిల్ ఎన్నిక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతున్న ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నెలికుదురు మండలంలోని బంజర గ్రామానికి చెందిన కామ్రేడ్ ఇరుగనిల్ ఇరుగు అనిల్ ఎన్నికైనారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర ఎనిమిదవ మహాసభల్లో ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరై మహాసభలలో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం జరిగింది ఈ సందర్భంగా అనిల్ నిరుద్యోగ యువతి యువకులుతో ప్రగతి శీల యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేయనున్నామని తెలిపారు రాష్ట్ర కమిటీ ఎన్నికకు సహకరించిన ప్రతినిధులకు పెద్దలకు బాధ్యులకు అభినందనలు తెలియజేస్తు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రవళికది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే :ఎస్టీ సెల్ అధ్యక్షులు దసురు

నవతెలంగాణ-నరసింహుల పేట

ప్రవళికది ఆత్మహత్య కాదనీ, ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దసురు, విమర్శించారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,నిరుద్యోగులపై హైదరాబాద్‌లో పోలీసులు లాఠీచార్జీ చేయడం హేయమైన చర్య అని తెలిపారు. ఆమె కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను ఎత్తేయాలని కోరారు. నిరుద్యోగులకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు.

కంబాలపల్లిలో గడప గడపకు కాంగ్రెస్

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామపంచాయతీలో సోమవారం కాంగ్రెస్ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు పటిష్టంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువ నాయకులు కోరం సురేందర్, ఎంపీటీసీ సనప సోమేష్ , సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పోయిలబోయిన వెంకటేశ్వలు, పుసం రమేష్, నదగిరి భద్రయ్య, పేదినేని వెంకటేశ్వర్లు, తోటి అశోక్, సురేష్, బాలేశం, అబాస్, మోహనరావు, చింత కష్ణ, చింత నారాయణ, మడే భద్రయ్య, గలిగి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ వాగ్దానాలను ప్రజలు నమ్మరు: కేఎస్ఆర్

నవతెలంగాణ-పెద్దవంగర

బీఆర్ఎస్ మోసపూరిత ఎన్నికల వాగ్దానాలను ప్రజలు నమ్మరని బీజేపీ జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి (కేఎస్ఆర్) అన్నారు. సోమవారం మండల పరిధిలోని అవుతాపురం, ఉప్పెరగూడెం, పెద్దవంగర, గంట్లకుంట, పోచంపల్లి గ్రామాల్లో గడపగడపకు బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించి, ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడం పూర్తిగా విఫలం అయ్యాడని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలను ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతత్వంలోనే రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై బీజేపీ జెండా ఎగరవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్, జిల్లా నాయకులు తలారి సోమయ్య, ఉడుత శ్యామ్, కోట కుమార్, పనికర యాకయ్య, కట్టోజ్ భాస్కర్, జాటోత్ శంకర్, జలగం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబానికే లబ్ధి



- పార్లమెంట్ అబ్జర్వర్ ఉత్తమ్‌రావుదళ్వి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల మహిళా అవగాహన సదస్సు నిర్వహించిన మాజీ డిసిసిబి చైర్మన్జంగా రాఘవరెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 9వ డివిజన్ పెద్దమ్మ గడ్డ సమీపంలో ఐకే గార్డెన్ లో నిర్వహించిన 6 గ్యారంటీ పథకాలపై మహిళా అవగాహనా సదస్సు నిర్వహించిన డీసీసీబీ మాజీ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన పార్లమెంట్ అబ్జర్వర్ ఉత్తమ్ రావు డాళ్వి ఈ సందర్భంగా మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో ప్రస్తుతం కేవలం ఒక కుటుంబానికే లబ్ధి జరిగింది.తెలంగాణ ప్రజల కష్టాలు చూసి చెలించిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ 6 పథకాలను ప్రవేశపెట్టారు అని కాబట్టి మీరు అందరు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండి నవంబర్ 30 నాడు జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నీ గెల్పించాలని మహిళలను కోరారు. మహిళా శక్తీ అండగా ఉంటే ఎంతటి యుద్ధంనైనా గెలవొచ్చుఅని కాబట్టి మహిళలు అందరు సోనియా గాంధీ అండగా ఉండాలి అని పిలుపునిచ్చారు. జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ని ప్రజలు నాలుగు సార్లు ఓట్లు వేసి గెల్పిస్తే తను ప్రజలికి చేసింది ఏమీ లేదు అని ఇప్పటివారికి నియోజకవర్గ ప్రజల కనీస అవసరాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మరియు బస్తీల అభివద్ధి, వరద ప్రభావానికి గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇలా ఒక్కటి కూడా నెరవేర్చలేదు అని తన సొంత లాభం కోసం వినయ్ భాస్కర్ పని చేస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి తనని రాబోయే ఎన్నికలో పశ్చిమ ఎమ్మెల్యే గా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజల కష్ట సుఖంలో తోడు ఉంటానని ఈ నియోజకవర్గం లో తన సొంత నిధులతో ఒక్క కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ మరియు ఒక్క స్కూల్ ఏర్పాటు చేసి ఉచితంగా కార్పొరేట్ స్థాయి లో అందిస్తా అని తెలిపారు.కేంద్రం లో బీజేపీ అధికారం లో వచ్చిన తరువాత గ్యాస్, పెట్రోల్ నిత్యావసర ధరలను సామాన్యులకు అందుబాటులో లేకుండా చేసారు అని మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెడ్తున్నారు అని అన్నారు. రాబోయే ఎన్నికలో ఈ రెండు పార్టీ లకు బుద్ధి చెప్పాలని మహిళలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంటెస్ట్ఎడ్ కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలతోనే నిరుపేదలకు మేలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉచిత వైద్య సేవలతోనే నిరుపేదలకు మేలు కలుగుతుందని గ్రేట ర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ అన్నారు. మండల కేంద్రం హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ఆఫ్ హసన్‌పర్తి, రిలాక్స్ క్లినిక్ భీమారం సంయుక్త, జీఎల్‌టీ లయన్ డి.అజిత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. సమాజంలో ఎంతోమంది పేదలు వైద్యానికి దూరమై నానాయాతనలు పడుతు న్నారని వారికి ఇటువంటి ఉచిత వైద్యసేవల వల్ల ఎంతో మేలు కలుగు తుందన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ఆ సుప్రత్రుల నిర్వాహకులు స్వంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి మేలు చేసే ఇటువంటి కార్యక్రమాల ద్వారా సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిషన్ పేయిన్ మేనేజ్‌మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ లింగంపల్లి అర్జున్‌రెడ్డి, పల్మోనాలజీ, క్రిటికల్ కేర్, స్లీప్ స్పెషలిస్టు, చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ ఎస్.అభిజ్ఞల పర్యవేక్షణలో వై ద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్‌పర్తి అధ్యక్షుడు ఎలకరాజు శ్రీకాంత్, కార్యదర్శి కృపాకర్, కోశాధికారి నేదునూరి కుమారస్వామి, ఎల్ఎన్ జడ్ సీ కిరణ్‌కుమార్, ప్రతినిధులు చెన్నూరి శ్రీనివాస్, గంగారపు రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళి ఆలయంలో బీ ఫారంలతో చీఫ్‌విప్ దాస్యం, నన్నపనేని నరేందర్ పూజలు



నవతెలంగాణ-మట్టెవాడ

వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల నుండి బీఆర్ఎస్ తరుపున బరిలో దిగేందుకు సిద్దమైన సిట్టింగ్ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, నన్నపు నేని నరేందర్‌లు బీ ఫారం లు దక్కడంతో సోమవారం భద్రకాళి అమ్మవారిని వేరువేరుగా వచ్చి దర్శనం చేసుకున్నారు. ముందుగా భద్ర కాళి అమ్మవారి వద్దకు పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ సతి సమేతంగా విచ్చేసి అమ్మవారి పాదాల వద్ద బీఫారం ఉంచి పూజలు నిర్వహించారు. అనంత రం తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కార్పొరేటర్లతో కలిసి అమ్మవారిని దర్శించుకొని బీఫారంను అమ్మవారి పాదాలవద్ద ఉంచి పూజలు నిర్వహించారు.

బైక్ ర్యాలీతో నన్నపునేని

భద్రకాళి అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆలయ ప్రాంగణం నుండి 300 మంది యువతతో బి ఆర్ యస్ జండాలు పట్టుకొని తూర్పు నియోజకవర్గంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. భద్రకాళి ఆలయం నుండి వరంగల్ ఎంజీఎం పోచం మైదాన్ కాశిబుగ్గ వెంకట్రామ, పోస్ట్ ఆఫీస్ వరంగల్ చౌరస్తా, శివనగర్ పుప్పాలగుట్ట కరీమాబాద్, రహదారుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన బస్ షెల్టర్ ప్రారంభం

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిలో వ రంగల్- నర్సంపేట ప్రధాన రహదారికి బాలాజీ విద్యా సంస్థల రూ.2.60 లక్షల ఆర్థిక సహాయంతో నిర్మించిన బస్ షెల్టర్‌ను డాక్టర్ రాజేంద్రప్రసాద్ దంపతులు ప్రారంభించారు. అనంతరం గంగదేవిపల్లి సర్పంచ్ గోనె మల్లారెడ్డి డాక్టర్ దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమాజ సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందు వుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిట్స్ విద్యాసంస్థల సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వరరెడ్డి, గోనె కుమారస్వామి, వీఏవో పెండ్లి జనార్ధన్, వీవో అధ్యక్షులు సరోజన, మాడిశెట్టి రాము, డ్వాక్రా సంఘ మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నర్సంపేటలో గెలుపు బీఆర్ఎస్‌దే

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-నెక్కొండ

నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపిలో రెండు ఒకటేనా అని వారిద్దరూ ఒకే సిద్ధాంతంతో ముందుకెళ్తున్నట్లు వెళ్లడైందని నర్సంపేటలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నెక్కొండలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సోమవారం ప్రారంభించి ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తెలంగాణలో కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలే రాష్ట్రంలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ దిశగా దూసుకుపోతుందన్నారు. ఇద్దరు నర్సం పేటలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలంటూ చెప్పుకుంటూ తిరిగి ఇప్పుడు ఇద్దరూ ఒకే గూటికి చేరి ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలే బీఆర్ఎస్ కు పట్టం కట్టి నర్సంపేటలో గులాబీ జెండా ఎగరేస్తారన్నారు. సమావేశంలో కార్యక్ర మంలో ఎంపీపీ రమేష్, జెడ్పిటిసి సరోజనహరికిషన్, సొ సైటీ చైర్మన్ మా రం రాము, మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్యా, నాయకులు రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, సోమయ్య, సారంగం, వీరభద్రయ్య, రాజిరెడ్డి, బిక్షపతి, ఆవుల శ్రీనివాస్, సంతోష్, రమేష్,ఏకాంతం, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

కీవీ పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు

నవతెలంగాణ-మట్టెవాడ



రాష్ట్ర వ్యాప్తంగా ఆడబిడ్డలు ఆడుకునే బతుకమ్మ పండుగను పాఠశాలలో నిర్వ హించుకోవడం ఆనం దంగా ఉందని టీవీ పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి అన్నారు. కరీమాబాద్ ప్రాంతంలో గల కివి పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మూడవ రోజు అయిన సోమవారం బతుకమ్మ సంబరాలను పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.

ఉపాధ్యాయులు పాఠశాలలోని విద్యార్థినిలు అందంగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో ఆడి పాడి సంబరాలను చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజని, అధ్యాపక బందం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరూరికి ఎన్నికల్లో హ్యాట్రిక్ ఖాయం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



త్వరలో జరగనున్న అ సెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూ రి రమేష్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని 55 వ డివిజన్ కార్పొరేటర్ జక్కు ల రజిత వెంకటేశ్వర్లు పేర్కొ న్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని రామారంలోని గణేష్ నగర్‌లో స్థానిక పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రజలతో మాట్లాడుతూ గడచిన కాలంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి తెలిపి, మరలా ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రవేశ పెట్టే పథ కాలు పనుల గురించి తెలిపారు.ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ ప్రజల నుంచి గొప్పఆదరణ లభించింది. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షు రా లు గడ్డం భాగ్యలక్ష్మి, గ్రామ పార్టీ మహిళా అధ్యక్షురా లు సంగాల సరోజన, సం గాల సుజాత, సుమతి, తోట సారంగపాణి, గుగులోత్ భీం నాయక్, తోట రాజు, రాజేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఆడుప మహేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన ఆడుప మహేష్ ఎన్నికయ్యారు. సోమవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో 14వ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు మహేష్ తెలిపారు. అధ్యక్షునిగా ఆడప మహేష్, ఉపాధ్యక్షునిగా సొరం చిన్ని ప్రధాన కార్యదర్శిగా షేక్ జావిద్ సహాయ కార్యదర్శులుగా సిరిగిరి జంపయ్య, ఎస్.కె ఆఫీజ్, కోశాధికారులుగా వడ్లకొండ తిరుపతి, త్రికోవెల మహేష్ లు ఎన్నికైనట్లు మహేష్ తెలిపారు.

ఘనంగా దుర్గామాత పూజలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండలో సోమవారం దేవి నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా నెక్కొండ గ్రామీణ హిత కారిణి సేవాసంఘం వ్యవ స్థాపక అధ్యక్షుడు, విగ్రహ దాత గటిక మల్లయ్య, హిత కారిణి సేవా సంఘం చింత నెక్కొండ బ్రాంచ్ సభ్యుల ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన దుర్గామాత అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో హితకారిణి సేవాసంఘం సభ్యులు బొమ్మెర రాజు, నరసింహు లు, రత్నం, యాకూబ్, సువార్త, అ క్బర్, డాన్ అశోక్ పాల్గొన్నారు.

ఆరూరి రమేష్ గెలుపు కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం నాయకులు కా ర్యకర్తలు కృషి చేయాలని గంధం బాలరాజు, బాబు అన్నారు. మండలం లోని రోళ్లకల్ లో సోమవారం 100 ఓట్ల ఇంచార్జీల బూత్ కన్వీనర్‌గా మూడు విజయ్ కుమార్‌ను ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిసి మాజీ డైరెక్టర్లు ఏకాంతం, యుగేం ధర్‌రావు, జనగాం శ్రీను,స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి: కలెక్టర్

నవతెలంగాణ-నెల్లికుదురు



రానున్న అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధికారులు పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని మహబూబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు నెల్లికుదురు తొర్రూర్ జంక్షన్ సరిహద్దు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పలు చెక్ పోస్టు కేంద్రాలను ఎన్నికల ప్రత్యేక అధికారులతో కలిసి తనిఖీ సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల రాకపోకలకు గమనించి గంటకు ఎన్ని వాహనాలు వెళుతున్నాయి అందులో ఫోర్ వీలర్లు,టూ వీలర్లు, ట్రాన్స్ పోర్ట్ వాహనాలకు సంబంధించిన రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులు ప్రతీ వాహనాన్ని వీడియోగ్రఫీతో తనిఖీ నిర్వహించాలని, వాహనాల తనిఖీ, జప్తు చేసినటువంటి నగదు,ఇతర సమాచారానికి సంబంధించిన రికార్డు సమాచారాన్ని, నిర్దిష్ట ఫార్మాట్ లలో సంబంధిత అధికారుల ద్వారా రోజువారీగా ఆర్వో కు పంపించాలని, ఆర్వో వాటిని పరిశీలించి భద్రపరచే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జప్తు చేసిన వాటికి రశీదు ఇవ్వాలని అన్నారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఇబ్బందులు కలుగకుండా అధికారులు మౌలిక సదుపాయాలను సమకూర్చాలని అన్నారు. రాత్రి సమయాలల్లో పలు జాగ్రత్తలతో తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఎన్నికల సిబ్బందికి సూచించారు.దసరా పండగ సెలవుల దష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతీ వాహనాన్ని తనిఖీ చేపట్టాలని, డబ్బు, మద్యం, రవాణాను అరికట్టాలని అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు గోడౌన్ లను తనిఖీ చేసి నివేదికలను పంపివ్వాలని, ఫంక్షన్ హాళ్ల యజమానుల యొక్క వివరాలు, ఫంక్షన్ హాళ్లలో ఏదైనా కార్యక్రమానికి సంబంధించి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సిందిగా అందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ల ను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డి.ఎస్పీ టి.సత్యనారాయణ, ఎన్నికల ఆర్వో/ ఆర్డీఓ ఎల్.అలివేలు, ఎం.సి.సి నోడల్ అధికారిణి నర్మద, గూడూరు, కేసముద్రం, నెల్లికుదురు తహసీల్దార్లు అశోక్,సూర్యనారాయణ, కోడి చింతల రాజు స్టాటిక్ సర్వేలెన్స్ అధికారి శోభన్, చైతన్య ఎంపీడీవో శేషాద్రి పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను విడనాడండి: సి డబ్ల్యూ ఓ పి డి వరలక్ష్మి

నవతెలంగాణ-మహబూబాబాద్

బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి అన్నారు సోమవారంఆడపిల్ల ముద్దమ్మా -బాల్య వివాహాలు వద్దమ్మా...... షేర్ సేవా సంస్థ మరియు కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలు లేని భారత్ కోసం అవగాహనా కార్యక్రమమును జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా సంక్షేమాధికారి వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ బాల్యవివాహాలు జరుగుతున్నప్పుడు వాటిని ఆపడమే కాకుండా వారికి శిక్ష పడేవిధంగా చేసినప్పుడే మరొకరు బాల్య వివాహాలు చేయరని తెలిపారు. జిల్లా పరిషత్ సీఈఓ రమాదేవి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని అమ్మాయి,21సంవత్సరాల నిండని అబ్బాయికి వివాహం చేయటం చట్టరీత్యానేరం అని దానిని ప్రోత్సహించినవారికి రెండు సంవత్సరాలు జైలు శిక్షా మరియు లక్ష రూపాయలు జరిమానా లేక రెండు అమలు చేయట జరుగుతుంది అని తెలిపారు. మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ మాట్లాడుతూ ఆడపిల్లలను వివక్షతకు గురిచేయకుండా జెండర్ ఈక్వాలిటీ పాటించాలని తెలిపారు.జిల్లా పంచాయతీ అధికారి హరికిష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా గ్రామ స్థాయిలో సెక్రెటరీస్ ద్వారా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ నాగవని మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్.2006 గురించి మరియు కౌమారదశలో ఉన్న అమ్మాయిల నెలవారీ ఋతుక్రమం గురించి తల్లితండ్రులు తెలుసుకొని జాగ్రత్త పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో లేబర్ అధికారి, షీ టీం ఎస్సై సునంద, షేర్ సేవా సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి, సీడీపీవోలు, ఏసీడీపీవో , సూపర్వైజర్ సఖి సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, కాలేజీ విద్యార్థినిలు, తల్లితండ్రులు పాల్గొన్నారు.


బడి తండలో ఉచిత హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఎర్రబెల్లి గూడెం సబ్ సెంటర్ పరిధిలోని బడి తండా గ్రామపంచాయతీలో హెల్త్ క్యాంపు ప్రభుత్వ వైద్యశాల నెల్లికుదురు వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు సూపర్వైజర్ సిహెచ్ మంగమ్మ , ఎర్రబెల్లి గూడెం పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవళి తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో ఈ క్యాంపులో 50 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో వైరల్ జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలుగా గ్రామాలలో వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరి 50 మంది గ్రామస్తులను పరీక్షించి కావాల్సిన మందులను వారికి సరఫరా చేసినట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని అన్నారు అవసరమైతే డాక్టర్ సలహా తీసుకోవాలని తెలిపారు. చుట్టుపరసర పరిశుభ్రత పాటించాలని అన్నారు నీటి నిలువ లేకుండా చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం రామాదేవి, ఆశాలు బాగ్యమ్మ, సుగుణ, కలమ్మ, మున్ని, మున్వర్ బేగం, సుజాత, సిబ్బంది, తదితరులు వున్నారు.

ఎనిమిదవ సారి కూడా రెడ్యా గెలుపు ఖాయం..

నవతెలంగాణ-చిన్నగూడూరు



డోర్నకల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఎనిమిదవ సారి కూడా భారీ మెజార్టీతో గెలవబోతున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామ్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రగతిభవన్లో బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బీ ఫారం అందజేశారు. ఆనందోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, చెన్నయ్య, వైస్ ఎంపీపీ వీరయ్య, మండల కోఆప్షన్ సభ్యులు మోసిన్ బేగ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మల్లయ్య, నాయకులు ముత్తయ్య, మల్లేష్, అంబరీష, సత్యనారాయణ, శ్రీరాములు, వేణు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ బాహాబాహీ..



నవతెలంగాణ-పెద్దవంగర

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని గంట్లకుంట గ్రామంలో బీజేపీ, కాంగ్రెస్ వర్గాలు బాహాబాహీకి దిగాయి. బీజేపీ జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి గత కొన్ని రోజులుగా పాలకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. అందులో భాగంగా మండల పరిధిలోని అవుతాపురం, ఉప్పెరగూడెం, పెద్దవంగర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముగించుకుని, సాయంత్రం గంట్లకుంట గ్రామంలో ప్రచారానికి వెళ్లారు. గ్రామంలోని దుర్గామాత మండపం వద్ద బీజేపీ కార్యకర్తలు కర పత్రాలను పంచుతున్న క్రమంలో ఇరు వర్గీయులు వాగ్వివాదానికి దిగడంతో తోపులాట, ఘర్షణకు దారి తీసింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి కాంగ్రెస్, బీజేపీ నాయకులను అక్కడి నుండి పంపించారు.

వీరభద్రుడికి కోర మీసాలు బహుకరణ


నవతెలంగాణ -కురవి

కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారంగా పేరుగాంచిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారికి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన భక్తుడు దూదిమెట్ల దేవేందర్ స్వామివారికి 5 గ్రాముల బంగారు కోరమీసాలు, అమ్మవారికి వెండి ముక్కుపుడక ను సోమవారం ఆలయ ఈవో సత్యనారాయణకు అందజేయగా స్వామి, అమ్మవార్లకు బహుకరించారు. ఆలయ అధికారులు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో భక్తుడు దేవేందర్ కుటుంబ సభ్యులు, దూదిమెట్ల వెంకన్న, నూకల రామచంద్రు,కోడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్టీపీ ఎమ్మెల్యే రామునాయక్ అభ్యర్థిగా దరఖాస్తు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రతిరాంతండ గ్రామ నికి చెందిన గుగులోతు రాము నాయక్ మహబూబాద్ టికెట్ నాకే ఇవ్వాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ లోటస్ పాండ్ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లు వైఎస్ఆర్ పార్టీ జిల్లా నాయకుడు రాము నాయక్ టుమారో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు నాకు మహబూబాబాద్ నియోజకవర్గ నుండి అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కషి చేస్తానన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం నుండి మరియు డోర్నకల్ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ లోటస్ పాండ్ రాష్ట్ర కార్యాలయంలోఎమ్మెల్యే అభ్యర్థిగా గుగులోతు రాము నాయక్ దరఖాస్తు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి కి అందజేయడం జరిగింది. అని అన్నారు.



పడకేసిన పారిశుధ్య పనులు..పట్టించుకోని సర్పంచ్



నవతెలంగాణ-నర్సింహులపేట

మండలంలోని బొజ్జన్న పేట గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధం పడకేసింది. గ్రామ పంచాయతీల్లో అప్పుడప్పుడు ప్రధాన రోడ్లు శుభ్రం చేస్తున్నా ఆ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో దిక్కూదివాణం లేకుండా పోయింది. కొన్ని చోట్ల పంచాయతీల్లోనూ పారిశుధ్య కార్మికులు నిర్లక్ష్య వైఖరి కారణంగా రోడ్లు చెత్తాచెదారంతో నిండిపోయి ప్రజల సహనానికి పరీక్ష పెడుతున్నాయి. పంచాయతీల్లో రోడ్లు ఊడ్చే వారే లేకుండా పోయారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు తమ ఇళ్ల ముందు శుభ్రం చేసుకుని ఆ చెత్తను రోడ్లపైకి తెచ్చి పడేస్తున్నారు. ఇంకా కొన్ని చోట్ల పాలిథిన్ కవర్లలో చుట్టి విసిరేస్తున్నారు. దీంతో రోడ్లతో పాటు పరిసర ప్రాంతాల్లోని దుకాణాలు, నివాసాల వద్దకు గాలికి కొట్టుకు వచ్చి పేరుకుపోతోంది. బొజ్జన్నపేట శివరు భీమ్లా తండాలలో చెత్తాచెదారంతో నిండిపోయి, తండాలలో కుక్కల పెడతా తండావాసులకు విశ్వ జ్వరాలు వస్తున్న కూడా ఆ తండాకు గత 20 రోజుల నుంచి జ్వరాలు వస్తున్న కూడా వైద్య అధికారులు ఎనముుల, ఆశా వర్కర్లు, జ్వరాలు వస్తున్న కూడా పట్టించుకోవడంలేదని, తండావాసులు ఆరోపిస్తున్నారు, తండాలలో సైడ్ కాలువలు తీయకపోవడం వలన, దుర్వాసనలు వచ్చి దోమలు ఈగలు వాలి జనాలు వస్తున్నాయని తండావాసులు ఆరోపిస్తున్నారు పరిసర ప్రాంతాల ప్రజల సహనానికి పరీక్ష పెడుతున్నాయి. గ్రామ పంచాయతీ సిబ్బంది వెంటనే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుణగంటి మోహన్ అన్నారు ఇప్పటికైనా అధికారులు సర్పంచ్,స్పందించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పారిశుద్ధ పనులు కూడా త్వరగా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రచార రథం ప్రారంభం

నవతెలంగాణ-గంగారం

గంగారం మండలంలో కోమట్లగూడెం కేంద్రంలో జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు శ్రీ కోదండ రామాలయ ఆలయంలో పూజలు చేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాన్ని ప్రారంభించారు. గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రాధారపు కొమరయ్య, ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, జడ్పిటిసి ఈసం రామ సురేష్, వైస్ ఎంపీపీ వీరభద్ర పోతయ్య, గంగారం మండల అధ్యక్షురాలు మహిళ ఈసం నర్సక్క, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య బాలు, కిసాన్ సెల్ అధ్యక్షులు దానసరి సారయ్య, గంగారం మండల యూత్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గంగారం మండలం నాయకులు కార్యకర్తలు అభిమానులు అక్క పెళ్లి సాంబయ్య, దుర్గం మనోజ్, దుర్గం సురేష్, దుర్గం శ్రీను, పాయరి వెంకన్న, దుర్గం ఉపేంద్ర, జనగం సుశీల, జనగం పార్వతమ్మ, అశోక్, సతీష్, సోషల్ మీడియా గిరగాని ప్రవీణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై మెరుపు దాడులు...!

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బీచురాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో జరుపుల తండాలో ఎక్సైజ్ అండ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సంయుక్తంగా, గుడుంబా స్థావరాలపై మెరుపు దాడి చేశారు. ఇండ్లలో పెంట కుప్పలలో, వ్యవసాయ బావుల వద్ద కాపు కాస్తున్న గుడంబస్థావురాలపై పోలీసులు విస్తతంగా తనిఖీలు చేసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా జరుపులతండలోని 1800 లీటర్ల బెల్లం పానకం,60 లీటర్ల సారాయి సీజ్ ,300 కేజీల నల్ల బెల్లం, 30 కేజీల పట్టిక ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ గుడుంబా అమ్మటం పెట్టటం చట్ట వ్యతిరేకమన్నారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా,గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువతను దూరంగా ఉంచాలని తండావాసులకు ఆయన సూచించారు.ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ఎలాంటి గొడవలు సష్టించవద్దని, దౌర్జన్యాలు చేసిన, దాడులు బెదిరింపులకు పాల్పడితే వారిపై చట్ట పర మైన చర్యలు తీసుకుంటామని తండావాసులను ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దూలం పవన్ కుమార్, వివిధ మండలం చచ్చిన ఎస్సైలు, ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

700 లీటర్ల పానకం,50 లీటర్ల గుడుంబా ధ్వంసం

నవతెలంగాణ-కురవి



గుడుంబా స్థావరాలు పై పోలీసులు దాడులు జరిపి ఇద్దరిపై కేసు నమోదు చేసిన సంఘటన సోమవారం సీరోల్ మండల పరిధిలో చోటుచేసుకుంది. సిరోలు ఎస్సై రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి శివారు గ్రామాలు గోపా తండాకు చెందిన భానోత్ శంకర్, హట్య తండాకు చెందిన రమేష్ లు గుడుంబాను తయారుచేసి అక్రమ వ్యాపారాలు చేస్తున్నారనే పక్కా సమాచారంతో దాడులు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ క్రమంలో 700 లీటర్ల బెల్లం పానకం , 50 లీటర్ల గుడుంబా ను స్వాధీన పరుచుకుని ధ్వంసం చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. శంకర్ రమేష్ లపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆమె తెలిపారు.

18న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-గణపురం

ఈనెల 18న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అరుంధతి తెలిపారు ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కావటి రజిత అధ్యక్షతన సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు హాజరు కావాలన్నారు



(ఫైల్)

చెక్ బౌన్స్ కేసులో వ్యక్తికి 6నెలల జైలు శిక్ష

రూ.10లక్షల జరిమానా...

నవతెలంగాణ - ములుగు

2019లో ములుగుగకు చెందిన బత్తుల కుమారస్వామి, బాలరమణరెడ్డిపై చెక్ బౌన్స్ కేసు వేశాడు. కుమారస్వామి తరపున న్యాయవాది కన్నోజు సునీల్ కుమార్ కేసు వాదించగా విచారించిన జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ జడ్జి డి రామమోహన్ రెడ్డి సోమవారం బాల రమణ రెడ్డికి చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలల జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించారు. ఒకవేళ రూ,10 లక్షలు చెల్లించకుంటే మరో రెండు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించారు. ఈ కేసులో ముద్దాయిని కోర్టు కానిస్టేబుల్ రఘు హాజరు పరిచారు.



ఘనంగా సిఎన్నార్ పుట్టినరోజు వేడుకలు..

నవతెలంగాణ-మల్హర్‌రావు

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో బొంతల రాజు యాదవ్,రాగం ఐలెయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనం బాపు, బూర్ల శ్రీనివాస్, కామ బాపు, సంపత్, తిరుపతి, ఆకుల రవి, రాజేష్, ఓదేలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిన యువకులు

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ అమీన్ ఆధ్వర్యంలో మహదేవ్పూర్ మండలంలోని ఎడపల్లి గ్రామంలో సోమవారం వివిధ పార్టీల విధానాలు నచ్చక అగ్రవర్ణ పార్టీల మోసాలు గమనించి బహుజన సమాజ్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అట్టెం రమేష్ ముదిరాజ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు రామిల్ల రాకేష్ మహాదేవపూర్ మండల అధ్యక్షులు మొహమ్మద్ అహ్మద్ గారు మరియు చేకుర్తి రాజశేఖర్,మోతే సమ్మయ్య,మోతే మల్లయ్య,చేకుర్థి బానయ్య,చెకుర్తి శ్రీనివాస్ చేకూర్తి మల్లయ్య, చేకుర్తీ ముత్తయ్య తదితరులు బీఎస్పీలో చేరారు.

రామప్ప ఆలయంలో ఎమ్మెల్యే దనసరి సీతక్క ప్రత్యేక పూజలు

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల సభ ప్రాంగణాన్ని సభాస్థలి ఏర్పాట్లను పరిశీలన

నవతెలంగాణ- ములుగు

వెంకటపూర్ మండల పాలంపేట గ్రామంలోని రామప్ప ఆలయంలో ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే దనసరి సీతక్క సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, బుధవారం జరగబోయే భారీ బహిరంగ సభకు విచ్చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల నాయకులను కోరారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గర పడగా ఎన్నికల



ప్రచారం కోసం కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు ముఖ్య అతిధులుగా ములుగు జిల్లా రామప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం మొదలు పెడుతుండడంతో ములుగు నియోజకవర్గం నుండి భారీగా జనాలని తరలించాలని, సభను విజయవంతం చేయాలని అన్ని మండలాల నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల జిల్లా నాయకులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం

ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయంను ఎమ్మెల్యే సీతక్క ప్రారంభించారు. ములుగు మండల జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులు రాక ఇక్కట్లు

నవతెలంగాణ -మహాముత్తారం



(ఫైల్)

ఆహార భద్రత కార్డులు తెలంగాణ ప్రభుత్వం గత పదేళ్ల నుండి పెళ్లయిన కొత్త కోడల్లకు కార్డులు జారీ చేయకపోవడంతో గుర్రుమంటున్నారు. మహాముత్తారం మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా సుమారు జనాభా నూతన ఓటర్లతో కలిపి 26000 వేలు ఉంటాయి. పది సంవత్సరాల్లో ప్రతి గ్రామానికి 100 పెళ్ళిళ్ల జరిగిన సుమారు 2400 జంటలకు కెసిఆర్ ప్రభుత్వంతో న్యాయం జరగలేదని వినికిడి వినిపిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం రెండు ద పాలు పరిపాలించి రేషన్ కార్డులలో ప్రభుత్వం కొత్తవారికి అవకాశం ఇవ్వకపోవడం గత పదేళ్ల నుండి నూతన జంటలు వారికి పిల్లలు పుట్టి పెద్దయ్యారు. అయినా రేషన్ కార్డులో పేరు నమోదు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వక, మరోపక్క పాత రేషన్ కార్డులలో మార్పు చేర్పులు చేయకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు నిరాశ చెందారు. ఇలా పదేళ్ల నుండి కార్డుల మంజూరులలో కలగానె మిగిలింది. ఈల పదేళ్ల నుండి పెళ్లిళ్లు ఇద్దరు ముగ్గురు పిల్లలు పుట్టిన అయినా రేషన్ కార్డులో పేరు నమోదు కాకపోవడంతో, డీలర్ల వద్దకు వెళ్లిన వారు కార్డులో మీ కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకుంటేనె ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసే బియ్యం అందిస్తామని అనడంతో కొన్ని కుటుంబాలు ఏజెన్సీలో అర్ధాకలితో అలమటించాయి.రైతు రుణమాఫీలో కుటుంబానికి ఒక్కరికి అని ప్రభుత్వం ప్రకటించగా అక్కడ కూడా నిరాశ చెందారు. ఏది ఏమైనా రేషన్ కార్డు లేక రుణమాఫీ, దళిత బంధు, గహలక్ష్మి పథకాలకు దూరమైనందుకు కొత్త జంటలు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఐదవ షెడ్యూల్ రక్షణ కోసం ఎన్నికల్లో పాల్గొందాం : తుడుందెబ్బ

నవతెలంగాణ - ములుగు

ఐదవ షెడ్యూల్ రక్షణ కోసం, వన్ బై సెవెంటీ చట్టం అమలు కోసం , పేసా చట్టం, అటవీ హక్కుల గుర్తింపు చట్టం, ఏజెన్సీలో 100 శాతం రిజర్వేషన్ అమలు కోసం, ఐటీడీఏలను పునర్ధించడం కోసం, ఆదివాసి సంస్కృతి ,సంప్రదాయాలు కాపాడుకోవాడం కోసం ఎన్నికల్లో పాల్గొనాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టెం ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్టీ సంఘాల ఐక్యవేదికతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ముస్లిం మైనార్టీ ,పార్టీలు, సంఘాలతో తెలంగాణ సామాజిక వేదిక మూడోఫ్రంట్ ఏర్పడిందన్నారు. దేశంలో "భారత్ కూటమి "'వామన్ మేస్రం' నాయకత్వంలో "రాష్ట్రీయ ఆదివాసి ఏక్తా పరిషత్' 'భారత దేశ వ్యాప్తంగా ఆదివాసీలు 5 ,6 షెడ్యూలు, హక్కులు , చట్టాలు రక్షించుకోవడం కోసం ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణలో 5 వ షెడ్యూల్ అమలు కోసం, పోటీ చేయాలని తీర్మానించి, అభ్యర్థులను పరిశీలించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థుల



వివరాలను కుమ్రం భీం వర్ధంతి అక్టోబర్ 28 న ప్రకటిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లోనే 12 ఎస్టీ రిజర్వుడు నియోజక వర్గాల లో పోటీ చేస్తామని,ములుగు నియోజక వర్గంలో కొమరం ప్రభాకర్,బుర్కా యాదగిరి, కబ్బాక శ్రావణ్ కుమార్,చింత కష్ణ,చంద మహేష్ లు టికెట్ రేసు లో ఉన్నారని, వీరిలో ఒక్కరికి భీం వర్ధంతి రోజున భీఫారం అందజేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణల లక్ష్మయ్య, కో కన్వీనర్ పోడెం రత్నం, రాష్ట్ర ఉపాధ్యక్షులు కబ్బాక శ్రావణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి పాయం జానకి రమణ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని మోట గూడెం గ్రామానికి చెందిన కురుసం తరుణ్ తన ద్విచక్ర వాహనంపై పసర వచ్చి తిరిగి వెళుతున్న గ్రామంలో వాహనం అదుపుతప్పి జరిగిన ప్రమాదంలో గాయపడి మతి చెందినట్లు పస్రా ఎస్ఐ ఎస్ కే ఎస్కె మస్తాన్ తెలిపారు. మొట్లాగూడెం గ్రామానికి చెందిన కురసం తరుణ్ 14.10.2023న బైక్ మీద పస్రాకు వచ్చి తిరుగు ప్రయాణంలో తప్పమంచ దాటిన తర్వాత బైక్ అదుపు తప్పి కింద పడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో ములుగు ఏరియా హాస్పిటల్ కి తరలించారు. అక్కడ డాక్టర్స్ సలహాతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంలో చేర్చగా చికిత్స పొందుతూ 15.10.2023న మృతిచెందాడు. సంఘటన స్థలాన్ని సీఐ శంకర్ తో కలిసి సర్పంచ్ సనప సమ్మయ్యతోపాటు ఎస్సై మస్తాన్ పరిశీలించారు. స్థానికులను ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి తల్లి కురసం సాంబలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

లాభాల వాటా నిలుపుదలను వ్యతిరేకిస్తూ బీఎంఎస్ నిరసన

నవతెలంగాణ -కోల్ బెల్ట్

సింగరేణి కార్మికులకు చెల్లించాల్సిన లాభాల వాటా నిలుపుదలను వ్యతిరేకిస్తూ సోమవారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బిఎమ్ఎస్) భూపాపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి గనులపై తిరుగుతూ , కార్మికులను కలుస్తూ నిరసనకు మద్దతు తెలిపారు . ఈ సందర్భంగా ఆమె శ్రీనివాస్ తో కలిసి మాట్లాడుతూ సింగరేణి కార్మికులు చెమటోడ్చి సంపాదించిన లాభాల వాటా చెల్లింపులపై రాజకీయాలు ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని, వత్తాసు పలుకుతున్న సింగరేణి యాజమాన్యాన్ని ప్రశ్నించారు. యాజమాన్యం స్పందించకపోతే అవసరమైతే సమ్మె చేయడానికి కూడా సింగరేణి కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సంస్థ పరంగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి 32,832 కోట్ల రూపాయల టర్నోవర్ జరిగిందని ఏప్రిల్ 30న బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో ప్రకటించిన యాజమాన్యం ప్రభుత్వాలకు కట్టవలసిన పన్నులు ,కార్మికుల సంక్షేమానికి ,సి.ఎస్.ఆర్ నిధులు , డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, నికర లాభాలు 2,222 కోట్లు,కార్మికులకు 32శాతంలాభాల వాటా క్రింద 711.18 కోట్ల రూపాయలు అని తేట తెల్లం చేస్తూ ఈనెల 16న లాభాల వాటా డబ్బులు చెల్లించనున్నట్లు ఈ నెల 4న సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే లాభాల వాటా శాతాన్ని, ఇచ్చేతేదీని ప్రకటించగా ఎన్నికల కోడ్ పేరుతో లాభాల వాటాను నిలుపుదల చేసి పండుగ సందర్భంలో కార్మికుల సంతోషాన్ని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే గతంలో ప్రకటించిన మాదిరిగానే కార్మికులకు లాభాల వాటా చెల్లించేలా చొరవ తీసుకోవాలని అన్నారు. నాయకులు కేటీకే- 1 ఇంక్లైన్ లో ఓరం లక్ష్మణ్, అల్లం శ్రీనివాస్, భాస్కర్, శ్రీనివాస్, కేటికే -5 లో మల్లారెడ్డి,పని రమేష్, కొత్తూరి మల్లేష్,సమ్మయ్య,రాజు,సాగర్ , కేటికే ఓసి-2 లో అటుకుల రాజిరెడ్డి,తాండ్ర మొగిలి, సదానందం సాంబయ్య, కేటికే -6 కెక్కర్ల కార్తిక్,పాంద్రాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.